



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 14 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 358 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రేపు సీఎం ఇఫ్తార్ విందు



● 2లో

# పేద మహిళలకు ఏటా లక్ష!

ప్రభుత్వోద్యోగాల్లో 50 శాతం వాటా
ఆశా, అంగన్వాడీల వేతనాలు పెంపు
మధ్యాహ్న భోజన సిబ్బందికి కూడా
హక్కులపై మహిళల్లో చైతన్యానికి
నోడల్ అధికారి నియామకం
దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో
సావిత్రిబాయి పూలే హాస్టళ్లు
ఐదు 'మహిళా న్యాయ్' గ్యారెంటీలు
మహారాష్ట్ర భారత్ జోడో న్యాయ్
యాత్రలో ప్రకటించిన రాహుల్‌గాంధీ



ధులే, మార్చి 13: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ మహిళలకు ఐదు 'మహిళా న్యాయ్ గ్యారెంటీలు' ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తే దేశవ్యాప్తంగా పేద మహిళలందరికీ రూ.లక్ష చొప్పున ఇస్తామన్నారు. ఈ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తామని తెలిపారు. మహిళలకు ప్రభుత్వోద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆయన మహారాష్ట్రలోని ధులేలో బుధవారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది వేతనాలను రెట్టింపు చేస్తామన్నారు. మహిళా హక్కులపై వారిలో చైతన్యం తీసుకురావడానికి, వారికి న్యాయపరంగా సాయం చేసేందుకు ఓ నోడల్ అధికారిని నియమిస్తామని చెప్పారు. మహిళల కోసం దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సావిత్రిబాయి పూలే హాస్టళ్లను నెలకొల్పుతామన్నారు. 'కన్యాకుమారి నుంచి శ్రీనగర్ వరకు ఇదివరకు నేను చేపట్టిన భారత్ జోడో యాత్రలో 4వేల కిలోమీటర్లు నడిచాను. లక్షల మంది ప్రజలతో సంభాషించాను. అన్యాయం కారణంగానే హింస, విద్వేషాలు రేగుతున్నాయని రైతులు, యువత, మహిళలు నాతో చెప్పారు. అందుకే రెండో యాత్ర పేరులో న్యాయ్ అనే పదాన్ని జోడించాం. మోదీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రూ.16 లక్షల కోట్ల మేర మాఫీచేసింది. కానీ రైతులు, యువత రుణాలను మాఫీ చేయలేదు.

మిగతా 2లో..

# మరో నలుగురు

బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల
వరంగల్‌కు కడియం కావ్య.. చేవెళ్లకు కాసాని
నిజామాబాద్ బరిలో బాజిరెడ్డి గోవర్దన్
జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్
తొమ్మిదికి చేరిన బీఆర్ఎస్ అభ్యర్థుల సంఖ్య
బీఆర్ఎస్-బీఎస్పీ కలిసి పోటీ.. త్వరలో స్పష్టత
కేసీఆర్‌తో నేతలు రాంజీ గౌతమ్, ఆర్ఎస్పీ చర్చలు



**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్):** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వీటితో కలుపుకొని పార్టీ ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 9కి పెరిగింది. మరో 8 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని, పార్టీ ముఖ్యనేతలు, క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు సేకరించి, అందరి ఏకాభిప్రాయంతో పార్టీ అధినేత కేసీఆర్‌అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. చేవెళ్ల నుంచి మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,

మిగతా 2లో..

## తహసీల్దార్‌కు రూ.12 కోట్ల

# అక్రమాస్తులు

**జమ్మికుంట ఎమ్మార్వో రజిని ఇంటిపై ఏసీబీ రైడ్స్**
**బంధువుల ఇండ్లలోనూ ఏకకాలంలో సోదాలు**
**అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు: ఏసీబీ డీఎస్పీ**

సుబేదారి/ధర్మసాగర్, జమ్మికుంట, మార్చి 13: ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడట్టారన్న ఆరోపణలతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్ రజిని ఇంటిపై ఏసీబీ అధికారులు పంజా విసిరారు. హనుమకొండలోని కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలో ఉన్న ఆమె నివాసంలో బుధవారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు.మరో ఐదు చోట్ల ఆమె సమీప బంధువుల ఇండ్లలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. గతంలో రజిని పనిచేసిన ధర్మసాగర్‌లోనూ తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఇంటి స్థలా లు, వ్యవసాయ భూముల డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు, కొంత నగదు స్వా ధీనం చేసుకున్నారు. రూ.25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తించి, బ్యాంకు అధికారులకు సమాచారమిచ్చి సీజ్ చేయించారు. రజనీ అక్రమ ఆస్తుల వివరాలను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మీడియాకు తెలిపారు.

మిగతా 2లో..



# 3 నెలల్లోనే రూ.2563 కోట్లు

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్):** పాతనగరంలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ సర్కారు ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మెట్రో కారిడార్ నిర్మాణానికి రూ. 2వేల కోట్లతో చేపట్టే ప్రాజెక్టు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.




## అమెరికాలో తెలంగాణ

# విద్యార్థి మృతి



వరంగల్: అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన మరో తెలంగాణ విద్యార్థి మృతి చెందాడు. వాటర్ జెట్‌స్కీ ప్రమాదంలో కాజీపేటకు చెందిన పిట్టల వెంకట రమణ (27) ప్రాణాలు కోల్పోయాడు. మరో రెండు నెలల్లో చదువు పూర్తయ్యి స్వదేశానికి తిరిగొస్తాడని ఎదురుచూస్తున్న సమయంలో కుమారుడి మరణవార్త తెలియడంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనకు సంబందించిన

మిగతా 2లో..

## వైద్యారోగ్య శాఖలో 4356 పోస్టుల భర్తీకి

# గ్రీన్ సిగ్నల్..



● 2లో

## 1000 కోట్ల జీఎస్టీ

# కుంభకోణం!

జంటనగరాల్లో 51 కంపెనీల్లో ఐటీసీ మోసాలు
మోసపూరిత వ్యవహారాల్లో ఐఐటీ హైదరాబాద్ పాత్ర
మోసాలపై దర్యాప్తు చేపట్టిన వాణిజ్యపన్నుల శాఖ

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్):** జీఎస్టీ రిఫండ్స్, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) కేసుల్లో సుమారు రూ.1000 కోట్ల కుంభకోణం జరిగినట్టు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఇంతకన్నా ఎక్కువ మొత్తంలో మోసం జరిగి ఉంటుందని, ఇది పూర్తిస్థాయి దర్యాప్తులో బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దాదాపు డజన్ వరకూ కంపెనీలు మోసపూరిత రిఫండ్‌లకు పాల్పడినట్టు తేలగా, జంటనగరాల్లోని మరో 51 కంపెనీల్లో ఐటీసీ మోసాలకు సంబంధించిన

మిగతా 2లో..



# జీరో బిల్లులు రాకపోయినా చెల్లించొద్దు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టీకరణ

## అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు

## పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మక్తల్/మక్తల్ టౌన్, మార్చి 13: గృహజ్యోతి పథకం కింద పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును మార్చి నెల నుంచే అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఎవరికైనా జీరో కరెంట్ బిల్లులు రాకపోయినా.. అధికారులు ఇంటి వద్దకు వచ్చి బిల్లులు చెల్లించాలని అడిగినా.. ఎవరూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్ సమీపంలోని సంగంబండ ఆర్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెలికాప్టర్‌లో ల్యాండ్ అయ్యారు. స్థానిక ఆంజనేయస్వామి, శివాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డితో కలిసి పూజలు చేశారు. అనంతరం సంగంబండ రిజర్వాయర్ పరిధిలో మిగిలిపోయిన 400 మీటర్ల కెనాల్ తవ్వకానికి భూమిపూజ చేశారు. అక్కడి నుంచి ప్రజా దీవెన సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..

సీఎం రేవంత్ సొంత జిల్లా అయిన ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని, వెనుకబడిన మక్తల్ ప్రాం తాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి నేతృత్వంలో అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని చెప్పారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన సంగంబండ, భూత్పూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల కింద, అలాగే జూరాల బ్యాక్ వాటర్ కింద ముంపునకు గురై భూములు కోల్పోయిన నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులను పంపిణీ చేస్తామని వెల్లడించారు. పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మక్తల్-కొడంగల్ పథకంగా మార్చామని, నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3 వేల కోట్లు కేటాయించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, సంగంబండ ముంపు బాధితుల సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి, బీకేర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రేపు సీఎం ఇఫ్తార్ విందు

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్):**
రంజాన్ మాసం తొలి శుక్రవారం ఈ నెల 15న ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్టు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. ఇఫ్తార్ ఏర్పాట్లను బుధవారం అధికారులతో కలిసి షబ్బీర్ అలీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఇఫ్తార్‌లో నమాజ్‌కు, భోజనాలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. షబ్బీర్‌అలీ వెంట రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, సమాచార పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.

# మరో నలుగురు

నిజామాబాద్ నుంచి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, వరంగల్ నుంచి డాక్టర్ కడియం కావ్య (మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కుమార్తె) బరిలోకి దిగబోతున్నట్టు బుధవారం పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటికే ఖమ్మం (నామా నాగేశ్వరరావు), మహబూబాబాద్ (మాలోత్ కవిత), మహబూబ్‌నగర్ (మన్నె శ్రీనివాస్‌రెడ్డి), కరీంనగర్ (బోయినపల్లి వినోద్‌కుమార్), పెద్దపల్లి (కొప్పుల ఈశ్వర్) స్థానాలను ప్రకటించారు. ఈ 9 స్థానాల్లో మూడింటిని బీసీలకే కేటాయించడం విశేషం. జహీరాబాద్, నిజామాబాద్ స్థానాలను మున్నూరుకాపు, చేవెళ్లను ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయించారు.

%వరంగల్ ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లోని తన నివాసంలో వరంగల్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ముఖ్యనేతలతో బుధవారం సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నుంచి బరిలోకిదిగే అభ్యర్థి కోసం చర్చించారు. పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు సహా ఇతర ముఖ్యనేతల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను పోటీచేయాలని కేసీఆర్ కోరారు. తన పేరును సూచించినందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రమేశ్, తాను పోటీచేయలేనని, ఎవరిని ఉంచినా సహకరిస్తానని తెలిపారు. ఆ తర్వాత అందరి నిర్ణయంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా ప్రకటించారు. సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హన్మకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, పార్టీ నేతలు నాగర్లు వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజ్, మెట్టు శ్రీనివాస్, బొల్లం సంపత్‌కుమార్, ఎడవెల్లి కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, ఎల్లావుల లలితాకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు
తనకు జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేసే అవకాశం కల్పించినందుకు గాలి అనిల్‌కుమార్ బుధవారం పార్టీ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనిల్‌కుమార్‌ను మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి అభినందించారు.

## అమెరికాలో తెలంగాణ విద్యార్థి మృతి

వివరాల్లోకి వెళ్లే.. కాజీపేటకు చెందిన పిట్టల వెంకట రమణ.. ఇండియానా పోలీస్‌లోని పర్డ్యూ యూనివర్సిటీలో హెల్త్ ఇన్‌ఫర్మాటిక్స్‌లో మాస్టర్ డిగ్రీ చేస్తున్నాడు. కాగా, మార్చి 9వ తేదీన విస్టీరియా ద్వీపంలో వెకేషన్‌కు వెళ్లాడు. అక్కడ ప్యూరీ ప్లేగ్రౌండ్స్ వద్ద యమహా పర్సనల్ వాటర్‌క్రాఫ్ట్ (జెట్‌స్కీ)ని అద్దెకు తీసుకున్నాడు. ఫోన్ ట్యాపింగ్: మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు 14 రోజుల రిమాండ్ అయితే, అక్కడి ఫ్లోటింగ్ ప్లేగ్రౌండ్‌లో దాన్ని నడుపుతుండగా.. మరో జెట్‌స్కీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటరమణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కాగా, రెండో జెట్‌స్కీ నడుపుతున్నది 14 ఏళ్ల బాలుడిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో అతడు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంకటరమణ మృతదేహాన్ని భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు అమెరికాలో వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం ఆందోళ కలిగించే అంశంగా మారింది. కొందరు ప్రమాదాల్లో చనిపోతే.. మరికొందరు దుండగుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు.

## పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

### -జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల మార్చి 13 (అక్షరం న్యూస్)**
ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ సూచించారు.బుధవారం ఆకస్మికంగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5యస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సీ.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్‌కు గోదారమ్మ పరవళ్ళు





**వైరా మార్చి 13 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్ ను సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు అనుసంధానం సీతారామ ప్రాజెక్టు కాలువకు 100 కోట్లు నిధులు మంజూరు చేశారువైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా జరిగిన సభలోవ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు వైరా రిజర్వాయర్ను బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మార్చేందుకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ను అనుసంధానం చేస్తామనీ అన్నారు అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని తెలిపారు సీతారామ ప్రాజెక్టు అనుసంధానంతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు త్రాగునీరు అందిస్తామని అన్నారు సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఆగస్టు 15 లోపే సీతారామ ప్రాజెక్టు నీళ్లను వైరా రిజర్వాయర్ లోకి అనుసంధానం చేస్తామని తెలిపారు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు నిరం అందించడం తన చిరకాల కోరిక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో ఆగిన దాణాపూర్ ఎక్స్ ప్రెస్

**జమ్మికుంట కేసరి మార్చి 13 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నెరవేరిందని , . సికింద్రాబాద్ %--% దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) జమ్మికుంటలో ఆగడం సంతోషకరమని , జమ్మికుంటలో రైలు హల్టింగ్ తో రైల్వే ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.దాణాపూర్ ఎక్స్ ప్రెస్ బుధవారం జమ్మికుంట రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కావడంతో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు సికింద్రాబాద్ నుండి బయలుదేరే దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుందని, ఇక్కడి నుండి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్ పూర్, సాత్నా, వారణాసి(కాశీ), బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దాణపూర్. చేరుకుంటుందన్నారు .జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈరైలుఆగుతుందన్నారు. . మహారాష్ట్రలోని నాగపూర్ తోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ వెళ్లాలనుకునే ప్రయాణీకులకు, వర్తక వ్యాపారులకు, దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఎంతో ఉపయోగపడనుందని, ముఖ్యంగా రైల్వే ప్రయాణికుల విలువైన సమయం డబ్బు ఆదా అవుతాయన్నారు. రైల్వే హాల్టింగ్ కోసం కృషి చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు, రైలును ఆగడానికి చర్యలు తీసుకున్న రైల్వే అధికారులు , రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ప్రధాని మోదీకి బిజెపి పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకున్నట్లు బిజెపి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



## 1000 కోట్ల జీఎస్టీ

# కుంభకోణం!

దర్యాప్తు వివిధ దశల్లో ఉన్నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. విచారణలో ఉన్న ఈ 51 కేసులకు సంబంధించి మొత్తం టర్నోవర్ రూ.5,893 కోట్లు కాగా, ఇందులో ప్రభుత్వానికి రావాల్సిన పన్ను రూ.976 కోట్లు, అన్నీ కలిపుకొని సుమారు రూ.1000 కోట్ల వరకు కుంభకోణం జరిగినట్టు భావిస్తున్నారు. కొన్ని కంపెనీలు అంతర్రాష్ట్ర లావాదేవీలకు సంబంధించి జీఎస్టీఆర్-1 రూపంలో నెలవారీ రిటర్న్ ఫైల్‌చేస్తూ ఇతర రాష్ట్రాల్లో పన్ను చెల్లింపుదారులకు ఐటీసీని బదిలీ చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే, పలు కంపెనీలు లోకల్ సేల్స్‌తోపాటు అంతర్రాష్ట్ర సేల్స్‌లో మోసపూరితంగా జీరో టర్నోవర్ కింద జీఎస్టీఆర్-3బీ ఫైల్ చేస్తూ పన్నులు ఎగ్గొడుతున్నాయని చెప్పారు. మరికొన్ని కంపెనీలు పన్ను చెల్లించకుండానే ఇతర పన్ను చెల్లింపుదారులకు ఐటీసీని బదిలీచేస్తున్నాయని, దీనివల్ల ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతున్నదని తెలిపారు. పన్ను చెల్లించకుండా ఇతరులకు ఇన్‌పుట్ క్రెడిట్ ట్యాక్లెమ్‌లకు వీలు కల్పించారని, వాస్తవంగా చెల్లించాల్సిన పన్నును తగ్గించి చూపారని, దీనివల్ల రెండు విధాలుగా ఖజానాకు నష్టం జరిగిందని అధికారవర్గాలు వెల్లడించాయి.

ఐఐటీహెచ్ పాత్ర
వాణిజ్య పన్నుల శాఖకు ఐటీ సహకారం అందిస్తున్న ఐఐటీ-హైదరాబాద్ పాత్ర కూడా ఇందులో ఉన్నట్టు అధికారవర్గాలు పేర్కొన్నాయి. మొత్తం డాటాను ఐఐటీహెచ్ నిర్వహిస్తున్నదని, అయినా వారు ఇటువంటి మోసపూరిత వ్యవహారాలను తమ దృష్టికి తేలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఐఐటీహెచ్ పాత్రపై కూడా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతున్నదని వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్ టీకే శ్రీదేవి తెలిపారు. మరోవైపు, జీఎస్టీ పన్నుల కుంభకోణంలో ఐఐటీహెచ్ పాత్ర ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రికి లేఖ రాశారు.

# పేద మహిళలకు ఏటా లక్ష!

ఇంతకంటే పెద్ద అన్యాయం మరొకటి ఉండదు. విధాన నిర్ణయాల్లో, వనరుల పంపిణీలో అన్ని కులాలు, వర్గాలకు వారి వారి జనాభా ప్రాతిపదికన భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రతిపాదిస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీల్లో మూడో వంతు రిజర్వేషన్‌కు సంబంధించి కేంద్రం మహిళలను మోసగించింది. సదరు బిల్లును ఆమోదించినా పదేళ్ల తర్వాత అమలు చేస్తామంటోంది. మా ప్రభుత్వం వస్తే తక్షణమే మహిళా కోటాను అమలు చేస్తుంది' అని హామీ ఇచ్చారు. ఆర్వీ పట్టణంలో వాహనంపై నుంచి ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా జరగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. 'ఈవీఎం హటావో' అని వారు అంటుంటే ఎన్నికల సంఘం వినడం లేదన్నారు. ఎన్నికల ముంగిట ఇటీవల ఓ ఎన్నికల కమిషనర్ రాజీనామా చేశారని.. కచ్చితంగా ఏదో తప్పు జరిగిందని వ్యాఖ్యానించారు. బీజేపీకి వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు వస్తేనే రాజ్యాంగాన్ని మార్చగలమని కర్ణాటక బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. రాజ్యాంగాన్ని మార్చే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదన్నారు. ఇక్కడ మాట్లాడడం పూర్తయ్యాక కొందరు పిల్లలను రాహుల్ జీపు బాయ్‌నెట్ వద్దకు పిలిచారు.

ఖర్చులకు డబ్బుల్లేవు: ఖర్గే

కలబుర్గి(కర్ణాటక): కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటోందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రజలు విరాళాలుగా ఇచ్చిన డబ్బులు ఉంచిన కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం స్తంభింపజేసిదని చెప్పారు. దీంతో ప్రస్తుతం ఖర్చు చేయడానికి తమ వద్ద డబ్బులు లేవన్నారు. ఐటీ విభాగం కూడా తమ పార్టీపై భారీగా జరిమానాలు విధించిందని వాపోయారు. బుధవారం ఆయన కర్ణాటకలోని కలబుర్గిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తమకు వచ్చిన రూ.వేల కోట్ల వివరాలు వెల్లడించడానికి బీజేపీ సిద్ధంగా లేదని ఆరోపించారు. వారి తప్పుడు పనులు బయట పడతాయి కాబట్టే జూలై వరకూ సమయం అడిగారని ఖర్గే ధ్వజమెత్తారు.

## తహసీల్దార్‌కు రూ.12 కోట్ల

# అక్రమాస్తులు

ప్రభుత్వ విలువ రూ.3.12 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్‌లో రూ.12 కోట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు రూ.12 కోట్ల అక్రమ ఆస్తుల్లో రెండు అంతస్థుల భవనం, 21 ప్లాట్లు, ఏడు ఎకరాల వ్యవసాయ భూమి, 25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, కిలోన్నర బంగారు అభరణాలు, రెండు కార్లు, మూడు బైక్‌లు, లక్షన్నర నగదు ఉన్నాయని పేర్కొన్నారు. సోదాల అనంతరం రజినిని అరెస్ట్ చేసి, కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో ఆమెను రిమాండ్‌కు తరలించారు.

అనేక ఆరోపణలు
రజిని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట, హసన్‌పర్తి, ధర్మసాగర్, తదితర రెవెన్యూ మండలాల్లో పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆగస్టులో బదిలీపై జమ్మికుంట తహసీల్దార్‌గా వచ్చారు. గతంలో పనిచేసిన పలు మండలాల్లో అవకతవకలు, ధర్మసాగర్ మండలంలో ఓ భూవివాదం, జమ్మికుంటలో కొన్ని వివాదస్పద నిర్ణయాలు.. తదితర అంశాలపై ఏసీబీకి ఫిర్యాదులు వెళ్లినట్టు తెలిసింది.

## వైద్యారోగ్య శాఖలో 4356 పోస్టుల భర్తీకి

# గ్రీన్ సిగ్నల్..



తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో భారీ మొత్తంలో ఖాళీలను భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 2021 అక్టోబర్ నుంచి ఖాళీగా ఉన్న 4356 పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్రంలోని జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన క్రమంలో.. వాటిలో బోధనా సిబ్బందిని నియమించేందుకు వైద్యారోగ్య సిద్ధమైంది. మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు ఇలా అన్ని కలిపి 4356 పోస్టులను భర్తీ చేయనున్నారు. హస్త నక్షత్రం, కన్యా రాశిలో కేతువు: ఈ రాశులవారికి ధనలాభం!! కాంట్రాక్ట్ పద్ధతిన 3155 పోస్టులు, 1201 మందిని గౌరవ వేతనంతో భర్తీ చేసేందుకు అనుమతులిచ్చినట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ రెసిడెంట్ పోస్టులు 1201 ఉన్నాయి. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా సత్వరమే నియామకాలు చేపట్టాలని ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను ఎస్‌హెచ్‌జీలకు అప్పగింత తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. పాఠశాల స్థాయిల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి.

-అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రితిరాజ్

-17 మంది నుండి పిర్యాదులను స్వీకరించి చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ







**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మర్చి13/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించి గతం లో నమోదు అయిన కేసులను పరిశీలించారు. గత సంవత్సరం నాన్ గ్రేవ్ కేసులలో యుఐ లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి వారికి సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి పక్బందీగా గా విచారణ పూర్తి చేసి ఫైనలైజ్ చేయలని అన్నారు. కోర్టు లలో చార్జిషీట్ వేసిన కేసులలో వెంటనే సిసి నెంబర్ల పొందాలని అన్నారు. కేసులను చేదించడం లో మంచి ఎఫర్ట్స్ పెట్టాలని ఎస్సై నీ ఆదేశించారు. ప్రాపర్టీ కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని,పని చేయని సిసి కెమేరాలను వెంటనే పునరుద్ధరించాలని,కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపాలిటీ లో కాలనీల స్థానికులతో మాట్లాడి ఎంట్రన్స్ దగ్గర సిసి కెమేరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు . ఆయా కేసులలో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ పెండింగ్ లేకుండా చూడాలని, వెంటనే రిపోర్ట్స్ తెపించుకొని కోర్టు లో చార్జి షీట్ వేయాలని అన్నారు. గతం లో నమోదు అయిన కేసులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయే తెలుసుకొని,విచారణ పెండింగ్ లో ఉండటానికి గల కారణాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను, డయల్ -100, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదును ఆన్లైన్లో లో ఎంట్రీ చేసి తీసుకున్నా చర్యలను బాధితులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని సూచించారు.పిర్యాదుదారుల నుండి 17 పిర్యాదులు స్వీకరణ అయిజ మండల ప్రజలకు బుధవారం అందుబాటులో ఉంటానని రెండు రోజుల క్రితం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ తెలియజేసినందున బుధవారం పోలీస్ స్టేషన్ కు వచ్చిన 17 మంది పిర్యాదు దారుల నుండి ఎస్పీ పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో స్వయంగా మాట్లాడి అట్టి పిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు.ఫిర్యాదుల కు సంబంధించి ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు భద్రత కల్పించాలని, కేసు నమోదు అయిన అరెస్టు చేయకపోవడం గురించి, ఆడపిల్లలు పుట్టారని భర్త వదిలేశాడు అనీ, డబ్బులు తీసుకొని ఇంటి పక్క వారు ప్లాట్ ఇవ్వలేదని, పక్క పొలం వారు భూమిని కబ్జా చేశారని, తాతల కాలం నుండి వచ్చిన భూమిని బాగా పరిష్కారాలు చేయకుండా అడ్డుకుంటున్నారు అని, సైబర్ క్రైమ్ మోసాల గురించి, పక్క పొలం వారు దాడి చేశారని, ప్లాట్ కబ్జా చేశారని, పక్క పొలం వారు మాపై దాడి చేసి మా పై కేసు పెట్టారని, భర్త వేధిస్తున్నాడు అనీ, ముగ్గురు పిలల్లు ఉన్న మహిళ కు తన భర్త చనిపోగా బాగా పరిష్కారాలు చేయడం లేదని వంటి పిర్యాదులు రాగ జిల్లా ఎస్పీ వాటిని పరిశీలించి భార్య భర్తల పిర్యాదుల పై వెంటనే కౌన్సిలింగ్ కు పంపాలని, సైబర్ క్రైమ్ కు సంభందించి ఫ్రీజ్ చేసిన అమౌంట్ ను కోర్టు అనుమతి ద్వారా బాధితులకు అప్పగించాలని అన్నారు. వచ్చిన ప్రతి పిర్యాదు పై పకడ్బందీగా విచారణ చేసి వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్సై,సి.ఐ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ కె.సత్య నారాయణ,శాంతి నగర్ సి.ఐ, రత్నం,అయిజ ఎస్సై విజయ్ భాస్కర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కలెక్టర్



**కోహెడ/సిద్దిపేట,మార్చి 13(అక్షరం న్యూస్)**

కోహెడ మండల కేంద్రం నుండి సముద్రాల క్రాస్ రోడ్డు వరకు 15 కోట్ల నిధులతో రెండు వరుసల రహదారి నిర్మాణానికి మరియు కోహెడ మండలంలోని వివిధ గ్రామాల్లో 28 లక్షలు అలాగే 50 లక్షల రూపాయలతో మరో చేయడానికి ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఎం.మనుచౌదరి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ బెన్ శాలెం, తహశీల్దార్ సురేఖ,ఎంపీపీ కీర్తి సురేష్, జడ్పీటిసి శ్యామల, సంబంధిత శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్తరజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ అభిమాని షేక్. బేగం కన్నుమూత..

**ఖమ్మం/తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్)**



తల్లాడ మండలంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ చెందిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమాని షేక్. బేగం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. బేగం కెసిఆర్ వీరాభిమానిగా ఉన్నారు. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని అనేకసార్లు సోషల్ మీడియాలో ఆమె తెలిపిన సందర్భాలు ఉన్నాయి. తనకు పింఛన్ రావడం ద్వారానే సుఖంగా జీవిస్తున్నానని విద్యుత్ సౌకర్యం ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం రాకపోవడంతో బాధపడుతూ అనారోగ్యానికి గురైందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ బాధ వల్లే ఆమె చనిపోయారని వారు అన్నారు. ఆమె మృత్యువాత తెలుసుకున్న మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్,
ముస్లిం మత పెద్దలు మౌలి సాబ్, షేక్ మస్తాన్, బీసీ సంఘం నాయకులు చల్లా నాగులు తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 13/ అక్షరం న్యూస్ :/

రఘునాథపాలెం మండలం ని వివిధ గ్రామాలకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో రఘునాథపాలెం గ్రామంలో పువ్వాడ ఉదయ నగర్ లో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ ఇంచార్జ్ మూడు డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేసేలా పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తాత రఘురాం నాయకులు నాగుల్ మీరా రఘునాథపాలెం మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్ భానోత్ కృష్ణ దాసరి నాగభూషణం బొడ్డు ఉపేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి..

### మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో అన్నదానం..

**ఖమ్మం/ వైరా మార్చి 13 (అక్షరంన్యూస్)**





తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా దరిపల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమం నందు కుమ్మరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా మొల్లమాంబ రాశారని, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిలివేరు జనార్ధన్, రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు, దునుకు వేలాద్రి, దరిపెల్లి శ్రీనివాస్, కుదురుపాక నరసయ్య, కుడారపు సూరిబాబు, కొత్తపల్లి చలపతిరావు, తీగుళ్ల వెంకటరమణ, తొర్లికొండ నరసింహారావు, గుడిమెట్ల రజిత, దరిపల్లి చంద్రశేఖర్, మొగిలిచర్ల సైదులు, ఖమ్మంపాటి రమేష్, మొగిలిచర్ల వెంకటేష్, మల్లికార్జున్, తిగుళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన జి.ఎం చింతల శ్రీనివాస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 13/అక్షరం న్యూస్:**

గోదావరి ఖని కి విచ్చేసిన రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు,వాణిజ్యం,శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని బుధవారం రామగుండం ఏరియా 1 జీఎం చింతల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గూచ్చెం అందించి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సింగరేణి రామగుండంకు సంబంధించి సంక్షేమ పనులు, పలు విషయాల గురించి వారికి వివరించారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

### సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /మార్చి- 13 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గత ప్రభుత్వాలు చిన్న చూపు చూశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల తమ సామాజిక వర్గంలో వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము గౌరవ అధ్యక్షుడు కూర భిక్షపతి, మండల అధ్యక్షుడు పడమటింటి శ్రీనివాస్,సంఘ నాయకులు గందె చంద్రం, ఉప్పల చంద్రం పప్పుల శ్రీకాంత్ బొందుగుల శ్రీనివాస్.కూర సంతోష్,కూర నగేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బాలింతల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం "అమ్మకోసం"

### అమ్మకోసం అనే బృహత్తర కార్యక్రమాన్ని నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తోంది డిఎం.హెచ్.ఓ డా.శిరీష



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.13/ అక్షరం న్యూస్**

అమ్మ అనే మాట అపురూపమైనదని, పురిటి నొప్పులు పంటి బిగువున భరిస్తూ ఒకరికి జన్మనిచ్చే తల్లిని గౌరవించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ వివిధ కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే బాలింతల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం"అమ్మకోసం" అనే కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష అన్నారు. అమ్మకోసం కార్యక్రమం గర్భం దాల్చింది మొదలు వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకొని, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేస్తుందని, ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు అందించేందుకు ప్రవేశ పెట్టిన కార్యక్రమం ఆరోగ్య మహిళ అని, ఇది విజయవంతంగా నడుస్తున్నది.

ప్రసవ అనంతరం కొందరు బాలింతలు వివిధ కారణాలతో అనారోగ్య కారణాలతో బాధ పడుతున్నారని, కొందరు అంతు చిక్కని సమస్యలతో మృతి చెందిన సందర్భాలు ఉన్నాయని, ఇటువంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శాఖ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోందని, ప్రసవం అనంతరం ఒక సంవత్సరం పాటు తల్లులు, బాలింతలు తమ ఆరోగ్య పరిస్థితి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా అమ్మకోసం అనే బృహత్తర కార్యక్రమాన్ని నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించబోతోందని, అమ్మకోసం అనే ఆరోగ్య క్లినిక్ ను ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గురువారం నిర్వహించి వారికి చికిత్స మరియు సలహాలు ఇవ్వటం జరుగుతుందని వివరించారు.

## నేడు ఎన్టిపిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికలు

**జ్యోతి నగర్ మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి రామగుండం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఎన్నికలు ఈనెల 14న నిర్వహిస్తున్నారు. ఎన్టిపిసి టౌన్షిప్ లోని అంబేద్కర్ వికాస కేంద్రంలో ఈ సమావేశం జరుగుతుంది. ప్రస్తుత అధ్యక్షుడు బిజెపి సుధాకర్ ప్రధాన కార్యదర్శి సంజీవరావు నివేదికల అనంతరం కొత్త కార్యవర్గ ఎంపిక జరుగుతుంది. ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులో మొత్తం 120 మంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఉన్నారు. ఎస్టీకి ఒక పోస్టు ఎస్సీకి ఒక పోస్టు కేటాయిస్తూ అసోసియేషన్ను గత 35 సంవత్సరాలుగా నడిపిస్తున్నారు. ఈసారి అధ్యక్షుడు పదవి ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి పదవి ఎంప్లాయిస్ హూ కేటాయించే అవకాశం ఉంది గతంలో కార్యవర్గంలో ఉండడానికి చాలామంది పోటీపడేవారు చాలామంది ప్రముఖ కార్మిక నాయకులు కూడా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం లో ముఖ్యమైన పదవుల కోసం పోటీపడేవారు.

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వెంకన్న యాదవ్ ను పరామర్శించిన.డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం/తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్)**

తీవ్ర అస్వస్థతకు గురై గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రధాన అనుచరుడు లోడిగ వెంకన్న యాదవ్ ను అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ లు ఖమ్మంలోని వారి స్వగృహంలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. కుదుటపడినాక తిరిగి యాదవ సంఘాలను బలోపేతం చేసే దిశగా ప్రయత్నించాలని కోరారు.



# ఏండ్లు గడుస్తున్నా బదిలీలు లేవు...!

**-కోనరావుపేట మండలంలో సీసీల హవా.**
**-బదిలీలు జరిగిన మళ్లీ ఇక్కడే పోస్టింగ్.**
**-జీతాలు తీసుకుంటూ వీఓఏల ద్వారా పనులు.**
**-చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జిల్లా యంత్రాంగం.**
**-చర్యలు చేపట్టాలని కోనరావుపేట మండల ప్రజల విజ్ఞప్తి.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 13 (అక్షరం న్యూస్):**
వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలంలో పొదుపు మహిళా సంఘాల (డ్వాక్రా) పనితీరును పరిశీలించాల్సిన అధికారులైన సీసీల బదిలీలు లేక 10 ఏళ్లుగా గడుస్తున్న జిల్లా యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించడం పై విమర్శలకు తావిస్తోంది.. 10 ఏండ్లుగా బదిలీలు లేకపోవడంతో మండలంలోని గ్రామాల్లో సిసిల హవా, పెత్తనం ఎక్కువైంది.. సీసీలు చేసే పనిని గ్రామంలో ఉన్న వివోఏల ద్వారా చేపిస్తూ సీసీలు జీతాన్ని పొందుతున్నారు. సిసిల లాగిన్ లో విఓఏ లతో పని చేపిస్తున్నారు. డబ్బులు ఇస్తేనే వారితో దోస్తీ లేదంటే శత్రుత్వమే,
వివోఏల సంఘం యొక్క సమావేశాలు, గ్రామ సంఘం యొక్క సమావేశాలు, ఉన్నతాధికారులు ఆదేశిస్తే చేసే పనులకు మండలంలో జరిగే వివిధ మీటింగ్ లకు హాజరవుతూ సీసీల పనులు కూడా వివోఏల ద్వారా చేపిస్తూ వేధిస్తున్నారు. సీసీల బదిలీలు లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మండలంలో కొనసాగుతోంది.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టి బాద్యులైన సీసీలపై విచారణ చేపట్టి, 10 ఏళ్లుగా మండలంలో పాతుకుపోయిన సీసీలపై బదిలీవేటు వేయాలని మండలంలోని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వేమిశెట్టి నాగన్న



**ఖమ్మం/ తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కేతేపల్లి భాస్కర్ రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేమి శెట్టి నాగేశ్వరరావు (నాగన్న), ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నంబూరి మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గత ప్రభుత్వాలు చిన్న చూపు చూశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల తమ సామాజిక వర్గంలో వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రులతో పాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ సహకారం ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో తల్లాడ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు కనకయ్య, జవ్వాజి పెద్ద నగేష్, జవ్వాది చిన్న నగేష్, వెమిశెట్టి వెంకటేశ్వరరావు(మెడికల్), మిట్టపల్లి కృష్ణ, జవ్వాజి నగేష్, ధారా విష్ణు మోహన్ రావు, నేరెళ్ల చిన్నస్వామి, పసుమర్తి భద్రయ్య, వెమిశెట్టి జగదీష్, సాయిరాం, రమేష్, పార్థసారథి, మహిళా సంఘం నాయకురాలు వేమిశెట్టి రమాదేవి, తదితరులు ఉన్నారు.

## గిరిజన హక్కుల గర్జన సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మాలోత్ రాందాస్ నాయక్, భూక్యా వీరభద్రం.



**ఖమ్మం/ వైరా మార్చి 13 (అక్షరంన్యూస్)**
మార్చి 20న హైదరాబాదులో జరగనున్న గిరిజన హక్కుల గర్జన సభ పోస్టర్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ దేశంలో గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, గిరిజన ముద్దుబిడ్డ ఠాను నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20వ తేదీన జరిగే గిరిజన హక్కుల గర్జన సభలో గిరిజనులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంఘం అనేక హక్కుల సాధన కోసం పోరాడుతుందని, నేడు పోడు భూములకు హక్కు పత్రాలు సాధించడంలో కీలకపాత్ర పోషించిదని, వారి డిమాండ్ మేరకు పోడు రైతుల పొలాల్లో బోర్లు, విద్యుత్ సౌకర్యాలు కలిగే విధంగా కృషి చేశామని తెలిపారు. గిరిజన సంఘం సాంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల సాధన కోసం నిరంతరం గిరిజన పక్షాన పోరాడుతున్న ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర గిరిజన గర్జన సభను గిరిజనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నియోజకవర్గం నాయకులు తేజవత్ కృష్ణ కాంత్, బానోత్ రాములు, నాగేశ్వరరావు, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు,

## శ్రీ వేణుగోపలస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 13,అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని, శ్రీ వేణుగోపలస్వామి దేవాలయ అభివృద్ధి కమీటి లో డైరెక్టర్ గా జిల్లా వాలీబాల్ స్పోర్ట్స్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ సతీమణి ముత్యాల శ్రీదేవి
బుధవారం రోజు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ధ్యేయంగా సేవలు అందిస్తామని. అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల పాలిట వరం ఇందిరమ్మ ఇండ్లు

### 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ మార్చి 13 అక్షరం న్యూస్/**
నియోజకవర్గంలోని దుగ్గొండి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డినేడు నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని అన్నారు. ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఎన్నో మాయమాటలు చెప్పి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఓట్లు దండుకున్నారు.ఏ ఒక్కరికి కూడా ఈ 10 యేండ్ల కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తామని అన్నారు మహిళలు ఆర్థికంగా ఎదగడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అని అన్నారు

## ప్రహరీ గోడ కు భూమి పూజ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-13(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి కింద మూడు లక్షల ఇరవై ఐదు వేల వ్యయంతో ఎస్.సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ భవన ప్రహరీ గోడ నిర్మాణానికి మండల పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలోస్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి గుండం నర్సయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తో పాటు పల్లె ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి సారించింది అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు ముస్తాబాద్ ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ముస్తాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జలరాజు. మాజీ ఏఎంసి చైర్మన్ అంజన్ రావ్, తెర్లుమద్ది గ్రామ శాఖ అధ్యక్షులు మామిళ్ళ శ్రీకాంత్,పుట్ట శ్రీనివాస్, ఉప సర్పంచ్ పుట్ట అశోక్,యూత్ అధ్యక్షులు సాయి గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు వేణు, అగ్రహారం బాబు, ఈర్ల రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఇట్టి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కే. కే మహేందర్ రెడ్డి తో పాటు మండలాధ్యక్షుడు బాల్ రెడ్డి లకు పోతుగల్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్తాబాద్‌లో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-13(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ కవయిత్రి కుమ్మరి (అతుకూరి) మొల్లమాంబ 584వ జయంతి వేడుకలు శాలివాహన సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సమాజానికి మొల్ల చేసిన సేవలను కొనియాడారుఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతు అభ్యుదభావాలు కలిగిన మొల్లమాంబ రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి అని తెలిపారు ప్రస్తుతం రాష్ట్రం లో ప్రత్యేక గుర్తింపు రావాలని రాష్ట్రం లోని అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసారని కుమ్మరి కులానికి కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు లేనిచో కుమ్మర్లు అంత రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మర్ల హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో శాలివాహన సంఘం అధ్యక్షుడు ఏదునూరి అంజయ్య ఉపాధ్యక్షుడు ఎదునూరి దేవయ్య క్యాషియర్ దరిపల్లి శంకర్ సలహాదారులు ఏదునూరి రాములు ఐలపురం లక్ష్మయ్య శాలివాహన యువజన అధ్యక్షుడు ఏదునూరి భానుచందర్ ఉపాధ్యక్షుడు ఏదునూరి గోపికృష్ణ క్యాషియర్ దరిపెల్లి వెంకటేష్ సలహాదారులు ఎదునూరి శ్రీకాంత్ ఐలాపురం నరేష్ ఐలాపురం సంజీవ్ ఎదునూరి అశోక్ ఏదునూరి అఖిల్ ధర్పల్లి పరశురాములు లచ్చయ్య దరిపెల్లి కిషన్ దరిపెల్లి లింగం గూడూరు మల్లయ్య ఎదునూరి రామచంద్రం ఎదునూరి శంకర్ ఏదునూరి రాములు ఐలపురం కాశయ్య ఎదునూరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ నిర్మాణంలో.. ఐటీ పేరిట లూటీ!

**ఆరు నెలల్లోనే అడ్డగోలుగా ధరల పెంపు.. రూ.180 కోట్ల నుంచి 361 కోట్లకు చేరిక**
**గ్లోబల్ టెండర్లు పిలవకుండానే నామినేషన్‌పై ఐటీ పనుల అప్పగింత**
**టీఎస్‌టీఎస్ అభ్యంతరం తెలిపినా బేఖాతరు.. ఇష్టారీతిన భారీ ధరలకు పరికరాల కొనుగోళ్లు**
**గతంలోనే రూ.180 కోట్ల బిల్లు చెల్లింపు.. ఇంకా పెండింగ్‌లో ఉన్న రూ.181 కోట్ల బిల్లు**
**భవన నిర్మాణ అంచనా వ్యయంపై ఆరోపణలు.. విజిలెన్స్ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**



హైదరాబాద్, మార్చి 13: నూతన సచివాలయ భవనం నిర్మాణంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శలు చేయగా.. సచివాలయంలోని విభాగాల్లో ఏర్పాటు చేసిన ఐటీ పరికరాల కొనుగోళ్లలోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐటీకి సంబంధించి మొత్తం పనులకు రూ.180 కోట్ల ఖర్చవుతుందని ప్రారంభంలో అధికారులు అంచనా వేయగా.. ఆరు నెలల్లోనే దీనిని రూ.361 కోట్లకు పెంచేశారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా చెల్లింపులు కూడా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. మూడేళ్ల క్రితం శంకుస్థాపన జరిగిన నూతన సచివాలయ భవనం.. నిర్మాణం పూర్తయి గతేడాది మే నెల నుంచి అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. నూతన సచివాలయం కోసం 27.9 ఎకరాలు కేటాయించగా, ఇందులో 8.58 లక్షల చదరపు అడుగుల్లో భవన నిర్మాణం జరిగింది. కాగా, నిర్మాణం పూర్తయ్యాక ఇందులో సెక్రటేరియట్ క్యాంపస్ ఏరియా నెట్‌వర్క్ (స్కాన్) ఏర్పాటుతోపాటు ఇంటర్‌నెట్, ఇక్కడి అన్ని శాఖలు, శాఖాధిపతులు, ఐఏఎస్ అధికారులకు కావాల్సిన కంప్యూటర్లు, ఇతర ఐటీ పరికరాలను సమకూర్చాల్సిన బాధ్యతను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) శాఖకు అప్పగించారు. మొత్తం భవనంలో ఐటీ పనులు చేపట్టేందుకు రూ.180 కోట్ల ఖర్చవుతుందని రెండేళ్ల క్రితం అంచనా వేశారు. ఈ మేరకు ఐటీ శాఖ అప్పట్లో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. అయితే ఆరు నెలల తర్వాత మొత్తం పరికరాలకు రూ.361 కోట్లు అవుతుందంటూ ఐటీ శాఖ మరో ప్రతిపాదన పంపింది. దీనిపై ఎలాంటి విచారణ చేయకుండానే గత ప్రభుత్వం సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది.

టెండర్ల ద్వారా పనులు అనుమతించాల్సి ఉన్నా

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భారీ పనులను గ్లోబల్ టెండర్ల ద్వారా మాత్రమే అనుమతించాల్సి ఉంటుంది. గతంలో ఐటీ శాఖలోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (మీసేవ) శాఖ సర్వీస్ ప్రొవైడర్ల కోసం గ్లోబల్ టెండర్లను ఆహ్వానించారు. ఆ ప్రాజెక్టు విలువ రూ.22 కోట్లు మాత్రమే. అలాగే రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖలో సిస్టమ్స్, సర్వర్ నిర్వహణ, నెట్‌వర్కింగ్ కోసం కూడా గ్లోబల్ టెండర్లను పిలిచారు. ఐటీ శాఖ అధీనంలోని ఈ ప్రాజెక్టు విలువ రూ.70 కోట్లు. కానీ, రూ.180 కోట్లకు సంబంధించిన పనులకు మాత్రం గ్లోబల్ టెండర్లు పిలవకుండా అధికారులు ఇష్టారీతిన వ్యవహరించారు. నిబంధనల ప్రకారం ఐటీ పరికరాల కొనుగోళ్లను తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎసటీఎస్) చేపట్టాల్సి ఉంటుంది. దీంతో తమకు కావాల్సిన పరికరాలను టీఎసటీఎస్ ద్వారా కొనుగోలు చేయాలని ఐటీ శాఖ ఉన్నతాధికారులు భావించారు. అయితే గ్లోబల్ టెండర్లు లేకుండా, పత్రికల్లో ఎలాంటి ప్రకటన ఇవ్వకుండా ఈ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో తాము జోక్యం చేసుకోలేమని టీఎసటీఎస్ స్పష్టం చేసింది. న్యాయసలహా తీసుకున్న తర్వాతే ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో.. టీఎసటీఎసను పక్కనబెట్టారు. ఎలాంటి టెండర్లు పిలవకుండానే అత్యవసర పనులంటూ నామినేషన్ విధానంలో కేటాయించారు. పైగా, కొనుగోలు చేసిన పరికరాల ధరలనూ మార్కెట్ ధర కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా వేసినట్లు తెలిసింది. ఉదాహరణకు.. అన్ని ప్రభుత్వ విభాగాల్లోని కార్యదర్శి స్థాయి అధికారుల చాంబర్లలో అమర్చేందుకు నెట్‌వర్క్ స్విచ్‌లను కొనుగోలు చేశారు. అయితే ఒక్క స్విచ్ ధర గరిష్ఠంగా రూ.1.10 లక్షలు ఉండగా.. రూ.3.5 లక్షలుగా పేర్కొన్నట్టు తెలిసింది. ఇలా ప్రతి కొనుగోళ్లలోనూ అధిక ధరలు చూపి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని సమాచారం.

భవన నిర్మాణం ఖర్చులో 30 శాతమా..?

గత ప్రభుత్వం పేర్కొన్నట్లు సచివాలయ భవనం మొత్తం నిర్మాణ ఖర్చు రూ.617 కోట్లు. అయితే ఐటీ పరికరాల కొనుగోళ్లకు రూ.180 కోట్లు (30 శాతం) ఖర్చు చేయడంపై అప్పట్లో నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నగరంలో కొనసాగుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థల్లోని భారీ భవంతుల్లోనూ పరికరాలకు ఇంత ఖర్చు కాదని వారు పేర్కొన్నారు. రూ.180 కోట్లకే నిపుణులు ఆశ్చర్యపోయిన నేపథ్యంలో రూ.361 కోట్లకు పెంపుతో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముందుగా పేర్కొన్న రూ.180 కోట్లను గత ప్రభుత్వం విడుదల చేయగా, సవరించిన అంచనా ప్రకారం మరో రూ.181 కోట్ల నిధుల విడుదలకు ఐటీ శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం దీని బిల్లుల వ్యవహారం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. కాగా, పరికరాల కొనుగోళ్లలో ఐటీ శాఖ ఉన్నతాధికారి పాత్ర ప్రముఖంగా ఉందని తెలిసింది. ఇదిలా ఉండగా.. సెక్రటేరియట్ భవన నిర్మాణం ఖర్చు రూ.617 కోట్లు అని గత ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ.. తర్వాత అంచనాలను సవరించారు. కొత్త అంచనా ప్రకారం ఖర్చు రూ.1000 కోట్లు దాటడంతో.. ఈ లెక్కలపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించింది. దీంతో నిర్మాణ ఖర్చుతోపాటు ఐటీ కొనుగోళ్ల విషయంపైనా విచారణ జరపాలని నిర్ణయుంచినట్టు తెలిసింది. సీఎంవో ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. విచారణకు పూర్తిగా సహకరించాలని, విచారణ కమిటీ కోరే అన్ని వివరాలు అందించాలని ఐటీ శాఖకు లేఖ రాసినట్లు, ఈ విచారణ త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిసింది.

# కేవైసీ కేటుగాళ్లున్నారు జాగ్రత్త!

**బ్యాంకు రుణాల పేరుతో అమాయకులకు వల..**
**వినియోగదారుడికి తెలియకుండా బ్యాంకు ఖాతాలు**
**వాటి ద్వారా రూ. కోట్లలో లావాదేవీలు**
**ఉమ్మడి ఖమ్మంలో పదుల సంఖ్యలో ఏజెంట్లు**
**డబ్బులిచ్చి మరీ.. కేవైసీల సేకరణ**
**భారీ ఎత్తున సైబర్ నేరాలకు కుట్ర..!**

ఖమ్మం, మార్చి 13 : హైవేల్లో ప్రమాదాలు సృష్టించి.. ప్రయాణికుల నగదు, నగలతో ఉడాయించే ముఠాల తీరును చూపించిన 'ద రోడ్' తెలుగు సినిమా గుర్తుందా? గత ఏడాది విడుదలైన ఈ సినిమాలో దొంగల ముఠాకు ఓ భారీ నెట్‌వర్క్ ఉంటుంది. రుణాల పేరుతో గ్రామీణుల కేవైసీ(నో యువర్ కస్టమర్) వివరాలను సేకరించి, వారి పేరుతో బ్యాంకు ఖాతాలను తెరిచి, తమ నేరాలకు కావాల్సినట్లుగా లావాదేవీలు జరుపుతుంది..! దర్యాప్తులో భాగంగా బ్యాంకు ఖాతా ఎవరి పేరుతో ఉందో.. వారిని సంప్రదిస్తే.. గొర్రెలను కాచే వ్యక్తో.. నిరక్షరాస్యుడైన రోజు కూలీనో దొరకడం ఆ సినిమాలో ట్విస్టు..! ఇప్పుడు అచ్చంగా అదే తరహాలో గ్రామీణుల కేవైసీలను కొల్లగొడుతున్న ముఠాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పుట్టుకొచ్చాయి. అయితే.. ఈ ముఠాలు రుణాలను కూడా ఇస్తున్నాయి. కొన్ని ముఠాలు నెలనెలా కిస్తీలను వసూలు చేస్తుండగా.. మరికొన్ని ఆ డబ్బులను వదిలేసి, కేవైసీలతో తమకు కావాల్సిన పనులను చక్కబెడుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. పోలీసు శాఖ మిన్నకుండడం గమనార్హం..!

పదికి పైనే ముఠాలు..!
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవైసీలను కొల్లగొడుతున్న ముఠాలు పదికి పైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ముఠాలు రుణాల పేరుతో రోజు కూలీలు, నిరక్షరాస్యులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి గాలం వేస్తున్నాయి. వారి వద్ద ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకుంటున్నాయి. కొన్ని ముఠాలు లోన్ పేరుతో కాలయాపన చేస్తుండగా.. మరికొన్ని చిన్న మొత్తంలో.. (రూ.10 వేల నుంచి రూ.75 వేల దాకా) నగదు రూపంలో అందజేస్తూ, బ్యాంకు రుణాలుగా పేర్కొంటున్నాయి. ఇలా చిన్నమొత్తంలో రుణాలిచ్చిన ముఠాల్లో కొన్ని నెలనెలా రుణగ్రహీతల ఇళ్లకు వెళ్లి కిస్తీ(ఈఎంఐ)లు వసూలు చేస్తుండగా.. మరికొన్ని ముఠాలు అసలు ఆ డబ్బును పట్టించుకోవడం లేదు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని ముందే చెప్పేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. భద్రాది-కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలో, ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి.

## హెచ్.ఐ.వి. క్షయ వ్యాదుల పై అవగాహన




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి,13, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపల్ లోని పూసాల రోడ్డు చౌరస్తా వద్ద పద్మపాని సొసైటీ ఆధ్వర్యంలో క్రాంతి కళాబృందం కళాకారులు హెచ్.ఐ.వి,తో పాటు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పద్మపాని సొసైటీ డిస్టిక్ కో ఆర్డినేటర్ లోకిని రమేష్ మాట్లాడుతూ ప్రజల్లో ఈ వ్యాధుల గురించిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,అందుకోసమే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.చాలామంది,తమకు సోకిన వ్యాధి ఏంటో తెలియక ఇబ్బంది పడుతున్నారని, ప్రజలందరూ వ్యాదుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కోరారు ఈ కార్యక్రమంలో క్రాంతి కళాబృంద కళాకారులు వెంకటాచారి. నల్ల ఆంజనేయులు. మాధవి ప్రకాష్. పద్మపాని సొసైటీ లింక్ వర్కర్లు శ్రీలత. సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయలను ప్రపంచానికి చాటిన ఘనత ఎమ్మెల్సీ కవితక్క ది.



రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 13/అక్షరం న్యూస్:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిన ఘనత తెలంగాణ ప్రతీక అయినా బతుకమ్మ ఖ్యాతిని దేశాలకు చాటింది ఎమ్మెల్సీ కవితక్క అని రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.ఎమ్మెల్సీ కవితక్క జన్మదినం సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కేక్ కట్ చేసీ స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు రిజర్వేషన్ కావాలనీ ఢిల్లీలో నిరహరదీక్ష చేసి హక్కు ను సాధించేందుకు కృషి చేసింది కవితక్కఅన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉద్యమ సమయంలో కోటి బతుకమ్మ జాతర నిర్వహించి మహిళలు ఉద్యమ ప్రస్థానంలో పాల్గొనేలా చేసీంది కవితక్క అన్నారు.కవితక్క నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలని అన్నారు.తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అందే సదానందం, తోకల రమేష్,కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణావేణీ, హరిక రావు,బుగ్గ సాయికృష్ణ,నిట్టూరి రాజు,వెయుగండ్ల శ్రీనివాస్, సకినాల ప్రతాప్,సృజన్,నారాయణదాసు మారుతి,గుంపుల ఓదేలు యాదవ్,అల్లం అయులయ్య, వెయుగండ్ల రాజేష్,కేశవ గౌడ్ పాలడుగుల కనకరాజ్ పాల్గొన్నారు.

## వేసవి తీవ్రత వడదెబ్బ కు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై ఓసి 5 లో అవగాహన సదస్సు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 13/ అక్షరం న్యూస్

ఆర్ జి-1 ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు,రామగుండం ఏరియా హాస్పిటల్ డి వై సి ఎం ఓ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో బుధవారం జీడికే ఓసి -5 గని వద్ద వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలను ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూవడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వడదెబ్బ లక్షణాలు,వడదెబ్బ ప్రథమ చికిత్స గురించి వివరించారు.వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని,మజ్జిగ నిమ్మరసం,ఓఆర్ఎస్ వంటి ద్రవాలు సేవించాలని,ఎండలోకి వెళ్లాల్సివచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనా దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.వేసవి కాలంలో శీతల పానీయాలు,మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓసి-5 మేనేజర్ అనిల్ గాబాలే, రక్షణాధికారి పొనుగంటి శ్రీనివాస్,ఏఐటియుసి పిట్ సెక్రెటరీ జి.ప్రభుదాస్,ఏరియా అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ శ్రీనివాస్,సంక్షేమ అధికారి ఎండి ఫిరోజ్,ఇతర ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

**-భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు**

**-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి-**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్:

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు.సోషల్ మీడియాలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డుకు గవర్నమెంట్ ఉద్యోగులు తప్ప తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులు అని తప్పుడు ప్రచారం జరుగుతుందని అదంతా అవాస్తవమని అన్నారు. తెలంగాణ బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా మాత్రమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కార్మిక శాఖ అధికారి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జారీ చేస్తారన్నారు.కొంతమంది నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ నిజమైన కార్మికులు పొందవలసిన సంక్షేమ పథకాలను ప్రక్కత్రోవ పట్టిస్తున్నారని అన్నారు. మా కార్మికుల పొట్టకూట్టకుండా వెల్ఫేర్ బోర్డు నుండి రావలసిన సంక్షేమ పథకాలు గాని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాని నాయకులు మా కార్మికుల పక్షాన ప్రభుత్వాన్ని ఒప్పించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాన్ని చూసి కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అలా ప్రచారం చేసే వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పలువురుకి సన్మానం...

**ప్రశంశం కురిపించిన ఎంఈఎఫ్ సభ్యులు**



సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 13(అక్షరంన్యూస్):-

ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ పగడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఉద్యోగం సాధించిన పలువురి జాతి రత్నాలకు బుధవారం నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన అమరవారపు సుధీర్ జూనియర్ లెక్చరర్ గా, మరియు అమరవరపు మట్టయ్య ( కూతురు) నాగేంద్ర పిఈటి గా, తాళ్లపాక రాము జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన జాతి రత్నాలకు నేరేడుచర్ల మాదిగ ఉద్యోగుల సంఘం ఎంఈఎఫ్ సభ్యులు ఘనంగా శాలువాలు, పూలదండలు,బొకేలతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ ఉద్యోగస్తులు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మద్దే మడుగు సైదులు,జూనియర్ లెక్చరర్స్ జిల్లా అధ్యక్షులు ఎడవెల్లి కృష్ణయ్య,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇంజమూరి లక్ష్మయ్య, డాక్టర్ వగ్గు సతీష్ కుమార్,సబ్ ఇంజనీరు విద్యుత్ శాఖ మల్లేపల్లి గురవయ్య,బండారు కృష్ణయ్య, పాత కోటి లక్ష్మయ్య,జిలకర రామస్వామి,మచ్చ పేతురు, పెదపంగా విజయ్ కుమార్,సుధీరు, నందిపాటి నాగయ్య,రాపోల్ నవీన్ కుమార్,వారపు జలంధర్, అమరవారపు ప్రేమ్ కుమార్, అమరవారపు అంజి,అమరవారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం...



సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 13(అక్షరం న్యూస్):-

పాఠశాలలోస్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులలో చదువుతోపాటు స్వీయ అనుభవం పెంపొందుతుందని అంజలి స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి కరస్పాండెంట్ సుంకరి క్రాంతికుమార్ లు అన్నారు బుధవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు విద్యార్థులు తాము పోషించిన పాత్రలను నిజజీవితంలో సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు సీఎంగా మంత్రులుగా కలెక్టర్ గా అధికారులుగా ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి అలరించారు అనంతరం వివిధ పాత్రలో పోషించిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి నాగ ప్రసాద్ యాకూబ్ నాగరాజు జనార్ధన్ రాము శ్రీనివాస్ రెడ్డి ఆదినారాయణ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ సారి రక్తదానం చేసిన మాజీ జెడ్పిటిసి

**నేటి యువతకు ఆదర్శం**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్:

తలసేమియా బాధితుల కోసం 18వ సారి రక్తదానం చేసి నేటి యువతకు తోటి వారికి ఆదర్శంగా నిలిచిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి. బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలెసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి 18వ సారి రక్తదానం చేయడం ద్వారా తోటి వారికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ప్రతి సంవత్సరం పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము మరియు మన రక్తం రిఫ్రెష్ అవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటాం కావున ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం, సేవ సంస్థ సభ్యులు బోడు వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## కల్వచర్లలో సిసి రోడ్డుల పనులు ప్రారంభం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుర్మపల్లిలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన 10 లక్షల అంచనగల రెండు సిసి రోడ్ పనులను మధ్యాహ్నం గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా చాలా కాలంనుండి బురదమయంతో బాధపడుతు కాంగ్రెస్ నాయకులద్వారా శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురాగ హామీఇచ్చిన మాటతో మంజూరిచేయడంపట్ల మంత్రి కి వాడప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, యంపిటీసి కొట్టె సందీప్, మాజీ జడ్పీటీసి గంట వెంకట రమణరెడ్డి, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, గంట పద్మ, మాజీ ఉప సర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాజమౌళిగౌడ్, వేముల సంపతి, రేండ్ల కృష్ణమూర్తి, ఈరు సతీష్, దాసరి మనోజ్, వేముల చంద్రయ్య, చొప్పరి రాజయ్య, వేముల అనీల్ నేత, గ్రామస్తులు వేముల రాజయ్య, అప్పాల మధునయ్య, దాసరి పోశం, బిల్ల సుదర్శన్, బూర్ల పున్నంచంద్రయ్య, వేము జయ, బిల్ల సరస్వతి, పెద్ది సుగుణ, వేముల భూమక్క, బూర్ల పోసాని తదీతరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ సన్మానం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్:

రమగిరి మండలంలోని పన్నూరు గ్రామపంచాయతీకి నూతనముగా వచ్చిన కార్యదర్శి సరిత ని ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముస్తాల శ్రీనివాస్, తాటి సతీష్,గంధం శ్యామ్,సిద్ధం రామనారాయణ,పెరుమాండ్ల శ్రవణ్, పంజల రాకేష్,పల్లె మనిదీప్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరవేన అజయ్ పాల్గొన్నారు..

## సీఎం రేవంత్ ,మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం...

సూర్యాపేట/నేరేడుచర్ల /మార్చి 13(అక్షరం న్యూస్):-

రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేరేడుచర్లలో మండలం పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్



రావు, పాల్వాయి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, కందిబండశ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, గరిణె అరుణకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గేల్లీ ప్రసన్న లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, నీలా శ్రీనివాస్ ,యాదా అనిల్, గరిణె ప్రసాద్, ఊటుకూరు నటరాజ్, వజ్రం శేఖర్ ,గజ్జల కోటేశ్వరరావు, గుంటూరు శ్రీను, జూలూరు అశోక్, పాల్వాయి గోపాలకృష్ణ ,ఉప్పల కృపాకర్, వజ్రం సత్యనారాయణ, గెల్లీ లక్ష్మి నరసింహారావు, రాచకొండ రమేష్, సాయి శ్రీనివాస్, జెగిని శ్రీనివాస్, అశోక్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ర్యాలీ






కరీంనగర్/సైదాపూర్,మార్చి13(అక్షరం న్యూస్):మండలంలోని లస్మన్నపల్లి లోఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ కవర్ల వాడకంపై పర్యావరణానికి పెను ప్రమాదం సంభవిస్తుందని,ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.బుధవారము మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని ప్రధాన వీధులను,రహదారులను శుభ్రము చేసి గ్రామంలోని నర్సరీ కేంద్రంలో కలుపు మొక్కలను ఏరివేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి ,కోమల,హరీష్, వాలంటర్లు పాల్గొన్నారు.

# పొద్దు తిరుగు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాంత రావు



మద్నూర్ / మార్చ్ 13(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం లో పొద్దు తిరుగు (సూర్యపుల్ ) కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే కాంత రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన పొద్దు తిరుగు పంట మార్కెట్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని లాభర్జనలు పొందాలని కోరారు. రైతులు అష్టకష్టాలతో పంటలు పండించడం జరుగుతుంది. బయట వ్యాపారాలకు తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధర కల్పించే కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, గంగాధర్, శ్రీనివాస్ పటేల్, జావీద్ పటేల్, కుషాల్, గడ్డం లక్ష్మణ్, ధరస్వార్ సాయిలు, సచిన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివాజీ రాథోడ్, ఎంపీటీసీలు బాలాజీ పటేల్, విజయ్, వటనాల్వార్ రమేష్, నర్సింలు గౌడ్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లలో క్రీడలు మానండి...



- **శారీరక మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఆడండి...**
- **అంతర్జాతీయ క్రీడాకారుడు వాంకుడొత్ తరుణ్ నాయక్....**

మహబూబాబాద్/కేసముద్రం/మార్చి13/అక్షరం న్యూస్:-క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయనీ వాటిని శారీరక శ్రమతో ఆడాలే తప్ప మొబైల్ ఫోన్లలో ఆడడం సరికాదని అంతర్జాతీయ క్రీడాకారుడు తరుణ్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి తరుణ్ నాయక్ మాట్లాడారు...గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడం వల్ల నైపుణ్యమైన క్రీడాకారులను గుర్తించడం జరుగుతుందన్నారు.వారికి తగిన సౌకర్యాలు కల్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా గ్రామాల్లో యువత రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని అదే విధంగా క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయనీ తెలిపారు.క్రీడల ద్వారా మానసిక శరీరపరమైన దృఢత్వం ఏర్పడుతుందనీ,తద్వారా చదువుల్లో కానీ ఏ రంగాల్లో పనిచేయడానికి అయినా ఉల్లాస ఉత్సాహం ఉంటుందన్నారు.క్రీడలు మానసిక శరీరక ఆరోగ్యానికి తోడ్పడుతాయని మంచి స్నేహపూర్వకమైన సంబంధాలు మెరుగు పడతాయని ఆనాటి కాలంలో శారీరక క్రీడలు ఎక్కువగా ఆడేవారనీ తద్వారా మనుషులు దృఢంగా ఉండి తమ తమ పనులను చేసుకునేవారని చెప్పారు.కానీ ఇప్పటి కాలంలో ఎవరిని చూసినా మొబైల్ లో మునిగిపోయి క్రీడలు కూడా మొబైల్ లోనే ఆడడం జరుగుతుందని అన్నారు.తద్వారా మానసిక రుగ్మతలు చిన్న సమస్యలు వచ్చినా తట్టుకోలేని స్థితికి వెళ్లి ఆత్మహత్యలకు దారితీస్తుందని తెలిపారు.కాబట్టి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ కు దూరంగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు...

# రామగుండంలో 350 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ

- **ఎంత పెద్ద హృద్రోగానికైనా రామగుండంలో చికిత్స జరగాలనేదే నా జీవిత లక్ష్యం.**
- **ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్**
- **నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి గురించే రాజ్ ఠాగూర్ పోరాటం ఆరాటం.**
- **ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు.**



గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి మార్చి 13 అక్షరం న్యూస్:

రామగుండం నియోకవర్గంతో పాటు సుదూర ప్రాంతాల ప్రజల ఆరోగ్య సంరక్షనార్థం గోదావరిఖని లోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఎదురుగా అత్యాధునిక వసతులతో మరో 350 పడకల ఆస్పత్రి నిర్మాణానికి బుధవారం ఐటి,ఇండస్ట్రీస్,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సంయుక్తంగా కలిసి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్,హాస్పిటల్ ప్రిన్సిపల్ హిమబిందు,ఆర్ జి1,ఆర్ జి 2, జిఎం ల సమక్షంలో 5 అంతస్తుల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని ప్రజలు అలాగే చుట్టుప్రక్కల ప్రాంతాల వారు అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదుకు వ్యవ ప్రయాసల కోర్చి వారి ఆస్తులను అమ్ముకొని చికిత్స చేసుకుంటే చూసి నిర్వీర్యంచెందిన సందర్భాలెన్నో నా కళ్ళకు కట్టినట్లు కనబడుతూనే ఉన్నాయన్నారు.కాబట్టి అప్పుడే ఒక నిర్ణయంతో ఇక్కడి ప్రాంత ప్రజలు వైద్య సదుపాయం కొరకు హైదరాబాద్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాదు లో ఉండే వైద్య సదుపాయాన్ని ఇక్కడే అందించాలన్న ఉన్నతమైన ఆలోచనతో ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు సహకారంతో బుధవారం 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే రామగుండానికి జెన్కో పవర్ ప్లాంట్ విస్తరణతో పాటు అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు నా లక్ష్యం అని అన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోస%శీ% సోదరులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అవిశ్రాంత కృషి చేస్తున్నారని రామగుండం ప్రాంతానికి రావాల్సిన నిధుల విషయంలో పట్టు వదలని విక్రమార్కుడిలా వ్యవహరిస్తున్నారని ఈ హాస్పిటల్ నిర్మాణం అనుమతుల గురించి అటు ప్రభుత్వ శాఖను గాని ఇటు సంబంధిత అధికారులను గాని పూర్తిస్థాయిలో అనుమతులు లభించేలా అన్ని విధాలుగా అనుమతులు పొంది ఈరోజు తప్పకుండా ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేయాలని పట్టుబట్టి నన్ను ఇక్కడికి వేగిరమే రప్పించిన నిబద్ధతగల వ్యక్తి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రని త్వరలోనే హైదరాబాద్ తరహాలో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసెందుకు తన వంతు శాయ శక్తుల కృషి చేస్తున్నాడని అలాగే ఇక్కడ ఆర్ఎఫ్సిఎల్ లో,ఎన్టిపిసి లో,సింగరేణిలో 80 శాతం స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు అందేలా త్వరలోనే కార్యచరణ రూపొందించబోతున్నామని ఇక్కడ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా చిన్న, మధ్య,సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే ఈ హాస్పిటల్ నిర్మాణం ఎప్పుడో పూర్తి కావాలని గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల నిధులను మళ్లించి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం కొనసాగించారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విషం కక్కుతున్న వైనం మనం చూస్తూ ఉన్నాం అన్నారు. ఇవాళ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఉన్నన్ని రోజులు బిఆర్ఎస్ కాదు కదా ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని అడ్డుకోలేరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు.మెడికల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ హిమబిందు మాట్లాడుతూ 350 పడకల ఆసుపత్రి నిర్మాణం అధునాతన వైద్యసదుపాయలతో నిర్మాణం కాబోతున్నదని ఏంఆర్ఐ, సీటి స్కాన్ లాంటి రిపోర్టుల కోసం కరీంనగర్ హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం భవిష్యత్తులో ఉండబోదని అన్ని అధునాతన సౌకర్యాలు ఇక్కడ ఏర్పడబోతున్నాయని ఇప్పటికే ఎన్నో వందల మందికి వైద్య సదుపాయాలు అందిస్తున్నామని అలాగే పెండింగ్ లో ఉన్న యూరాలజీ, నెఫ్రాలజీ పలు శాఖల కు సంబంధించిన వైద్య అధికారులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని మీరు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న సంబంధిత వైద్య అధికారుల ను నియమిస్తే అన్ని రకాల వైద్య సదుపాయాలు మన నగరం గోదావరిఖనిలోనే ఏర్పడబోతున్నాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్,పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్,రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు,సింగరేణి అధికారులు,మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు,ఫ్లోర్ లీడర్లు,ప్రముఖ నాయకులు,ఆయా విభాగాల అధ్యక్షులు,సిబ్బంది,మెడికో విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి పట్టు సాధించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ .**



నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/మార్చి 13(అక్షరం న్యూస్)

సైన్స్ సామాన్య ప్రజలో సైతం ఇమిడి ఉంటుంది దని ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని పట్టుసాధించడం కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు.బుధవారం తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటివల విద్యార్థులకు ని చెకుముకి సైన్స్ టెస్ట్ ఆలేరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చడం. మారుమూల ప్రాంతమైన ఆలేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థుల్లో ప్రతిభ కనబరచడం మట్టిలో మాణిక్యం తీయడం అంటే ఇదేనేమో అని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థులను ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ అనేది సామాన్య ప్రజల్లో సైతం ఇమిడి ఉంటుంది నేటి తరానికి ఎంతో అవసరం నిరంతరం సైన్స్ ను తెలుసుకునే విధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ బి ఎన్ రెడ్డి వెంకటేశ్వర్లు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వల్ల మట్టిలో మాణిక్యాలను వెలికి తీసినట్టుగా వారు ఎంతో చేయితనిస్తున్నారని కలెక్టర్ చిన్నవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు డి ఈ ఓ గోవిందరాజులు. ఆలేరు గ్రామం సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు

# డ్రైవర్ యూనియన్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కాంత రావు



మద్నూర్ / మార్చ్ 13(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలో డ్రైవర్ యూనియన్ సంఘం కార్యాలయాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ప్రారంభించడం జరిగిందని డ్రైవర్ యూనియన్ మండల అధ్యక్షుడు మగదుం తెలిపారు. బుధవారం రోజున మండల కేంద్రంలో డ్రైవర్ సంఘం వారు నూతన కార్యాలయం స్థాపించుకోవడం జరిగింది. ఈ కార్యాలయం ప్రారంభం ఎమ్మెల్యే కాంత రావు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు డ్రైవర్ యూనియన్ సభ్యులు పూలు జల్లి స్వాగతం పలికారు. యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కాంత రావుకు శాలువా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ డ్రైవర్ల యొక్క జీవితాలు కష్టకాలం తో కూడుకోవడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ల వృత్తి మూలంగా ప్రజలు తమ గమ్యాస్తానలను ఒక చోట నుండి మరొక చోటకు ఆయా వాహనాలలో డ్రైవర్ల యొక్క కృషి జాగ్రత్త మూలంగా సురక్షితంగా ప్రయాణాలు చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రైవర్లు కూడా తమ నమ్ముకున్న వృత్తి కు అనుగుణంగా ఎవరు కూడా వాహనాలు నడుపేటప్పుడు మద్యపానం సేవించి వాహనాలను నడపకుండా పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం అజగ్రత్త మూలంగా వాహనాలు ప్రమాదాలు సంబవించి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇంట్లో కుటుంబికులు తమ రాక కోసం ఎదురు చూడటం జరుగుతుందని తెలిపారు. డ్రైవర్లు చెడు అలవాట్లకు పూర్తిగా దూరం ఉండి మంచి లక్షణాలు ఏర్పార్చుకొని సురక్షిత ప్రయాణాలు చేసి కుటుంబ సభ్యులతో ఎల్లప్పుడు ఆనందంగా, సంతోషం గా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క డ్రైవర్లు రోడ్డు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీస్ సిబ్బంది, ఆర్టీఓ సిబ్బంది వారు తెలియజేసే సూచనలు పాటించాలని కోరారు. వాహనాలు నడుపే డ్రైవర్లు తప్పకుండ లైసెన్సులు కలిగి ఉండాలని కోరారు. డ్రైవర్ యూనియన్ సంఘం సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తో పాటు నా యొక్క ఆశీర్వాద్దాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో డ్రైవర్ యూనియన్ సభ్యులు మగుధూమ్, దేవిదాస్, షఫీ, ఆహేమద్, పటేల్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మనగుర్తి పాఠశాలలో సబ్ స్టేషన్ నిర్మిస్తే అడ్డుకుంటాం

కరీంనగర్/సైదాపూర్,మార్చి13(అక్షరం న్యూస్):మండలంలోనిఅమ్మనగుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయనున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ని అడ్డుకుంటామని అమ్మనగుర్తి గ్రామంలో గల హై స్కూల్ ఆవరణలో నిర్మించాలనుకుంటున్న సబ్ స్టేషన్ ని వెంటనే నిలుపుదల చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని,స్కూల్ సంబందించిన 0.24గుంటల భూమిని సబ్ స్టేషన్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని,గతంలో తెరాస పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మనగుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి 2020 సంవత్సరంలో కోటి అరవై ఆరు లక్షల మంజూరు అయ్యాయని,అప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు స్కూల్ ఆవరణలో సబ్ స్టేషన్ వేయద్దు అని ధర్నాలు,నిరసనలు పెద్దఎత్తున జరిపారు.దీనితో అమ్మనగుర్తి గ్రామ పంచాయితీ పాలకవర్గం సబ్ స్టేషన్ రద్దు చేయాలనీ గ్రామ సభలో తీర్మానం చేశారుని,స్కూలుకి భూమి తిరిగి స్కూల్ కి పట్టా చేయాలని తీర్మానించారు.దానితో ఎమ్మెల్యే స్కూల్లో వేయద్దని,స్కూల్ స్థలాన్ని కాపాడాలని కరెంటు ఎమ్మార్వో అధికారులని అదేశించారు.ఇప్పుడు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు మళ్ళీ స్కూల్ లో సబ్ స్టేషన్ వేయాలని అంటున్నారని ఇది ఎంతవరకు సరైందని,అప్పుడు అనుకూలం కానీ స్థలం ఇప్పుడు ఏవిధంగా అనుకూలమో చెప్పాలని బి ఆర్ ఎస్ నాయకుల ఏద్దేవా చేశారు.సబ్ స్టేషన్ కి మేము వ్యతిరేకం కాదని పాఠశాలలో కాకుండా గ్రామంలో మరెచోటైన వేయాలని కోరుతున్నామని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నుండి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అందే రాజు,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు లంకదాసరి తిరుపతి,లంకదాసరి పర్శరాములు,జక్కినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బస్ షెల్టర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్థుడు గుర్రాల లక్ష్మణ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 13: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు కోసం తన సొంత డబ్బులు వెచ్చించడానికి వెల్ది గ్రామానికి చెందిన గుర్రాల లక్ష్మణ్ ముందుకు వచ్చాడు. మండలంలోని వివిధ గ్రామాల నుండి మోడల్ స్కూల్లో విద్యనభ్యసించడానికి విద్యార్థులు వస్తున్నారు. వీరికి బస్ షెల్టర్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన లక్ష్మణ్ తన సొంత డబ్బులతో విద్యార్థుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించడానికి పూనుకున్నాడు. ఈమేరకు మోడల్ స్కూల్ సమీపంలో బస్ షెల్టర్ నిర్మాణానికి లక్ష్మణ్ తో పాటు గ్రామస్థులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, పెదగోని ఉప్పలయ్య, రాసమల్ల కొండయ్య, యాదగిరి, రవి,రాములు, భూపాల్ రెడ్డి, సుధాకర్, కొయ్యడ స్వామి, మల్లేష్, యాదిరెడ్డి, జీడికంటి నాగరాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 13: మండలంలోని కంచనపల్లి, గబ్బెట గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కంచనపల్లి గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు రాపోలు పృథ్వి పరీక్ష ప్యాడ్లతో పాటు పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఓరుగంటి మనోహర్, రా పోలు రాంమూర్తి, కారంపూడి వెంకటనర్సు, పసుల జార్జి, తాళ్లపల్లి సందీప్, కొలిపాక శ్రీనివాస్, లోనే నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి నిధులతో చేతి పంపు ఏర్పాటు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో గల గంగపుత్ర వాడ లో ఎంపిటిసి పోడేటి సతీష్ బుధవారం బోర్వెల్ ( విద్యుత్ మోటర్ )ను ఏర్పాటు చేశారు.. కాగా వాడలోని ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఎంపిటిసి, తన నిధులు ( ఎంపీటీసీ ) రూ. 1,34,000 కేటాయించి దీన్ని ఏర్పాటు వేయించారు. గతంలో తాగునీటికి ఇక్కడ తీవ్ర కొరత ఉండగా, అప్పటి సర్పంచ్ రాంచందర్ పైపులైన్ వేయించి నల్లాలను ఏర్పాటు చేశారు. కాని పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎంపీటీసీ పోడేటి సతీష్ ముందుకు వచ్చితన నిధులు కేటాయించి బోర్వెల్ వేయించడం పట్ల వాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏజెన్సీ అలవెన్స్ పెంచాలని ఏటీఎఫ్ వినతి



ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 13/అక్షరం న్యూస్:-

షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఏజెన్సీ అలవెన్స్ పెంచాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్(ఏటీఎఫ్) బృందం పిఆర్సి కమిషన్ చైర్మన్ శివశంకర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు,పీర్ల కృష్ణ బాబు మాట్లాడుతూ...షెడ్యూల్డ్ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు,ఉద్యోగులు హెచ్ ఆర్ ఏ,ఏ హెచ్ ఆర్ ఏ, ఎస్ సి ఏ స్లాబ్ రేట్లు పెంచాలని కోరారు.హెచ్ఆర్ఏను 15 శాతం,ఏ హెచ్ ఆర్ ఏ ను 12 శాతం,ఎస్ సి ఏ 5000 రూపాయల వరకు పెంచి,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి,కార్యదర్శి కోరం సంతోష్ కుమార్,నాయకులు బొగ్గుల లక్ష్మయ్య, పూనెం రమేష్,కారం రాంబాబు,దిలీప్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన మంత్రులు తుమ్మల పొంగులేటి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 13 /అక్షరం న్యూస్ :/

ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం కోసం ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామంలో గుర్తించిన స్థలాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ వీపీ గౌతమ్ కమిషనర్ ఆదర్శ సురభి రఘునాథపాలెం తాహసీల్దార్ లూధర్ విల్సన్ రఘునాథపాలెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ మూడో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి: ప్రభావతి



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 13(అక్షరం న్యూస్):

విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటుచేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పి . ప్రభావతి అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో 10 శాతం జిపిఏ వచ్చే విధంగా కష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాదించేందుకు విద్యార్థులు ప్రణాళికతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి జవహర్, జ్యోతి, అనురాధ, సుకన్య, అరుణ, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాబ్ ల పనితీరును మెరుగుపరచాటినికి ట్యాబ్ ల పంపిణీ

**ల్యాబ్ టెక్నీషియన్స్ కు ట్యాబ్ లను అందించిన డిఎం.హెచ్.ఓ డా. : శిరీష**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.13/ అక్షరం న్యూస్బీ ప్రభుత్వ ల్యాబ్ ల పనితీరు మెరుగుపరచడానికి ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్ లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్. శిరీష అన్నారు. ఐసిటిసి, పిపిటిసి, డిఎస్ఆర్సి, కౌన్సిలర్లకు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ లకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి, హైదరాబాద్ నుండి వచ్చిన ట్యాబ్ కంప్యూటర్ లను డిఎం.హెచ్.ఓ డా .శిరీష పంపిణీ చేశారు .ఈసందర్భంగా డా.శిరీష మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ ట్యాబ్ ల ద్వారా ఆసుపత్రి కి వచ్చే రోగుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయవలసి ఉంటుందని, అదేవిధం గా జూమ్ లో జరిగే నెల వారి రివ్యూ మీటింగ్ లను కూడా హాజరు కావలసి ఉంటుందని, సెంటర్ ల యొక్క పనితీరును మెరుగుపరచాటినికి ఈ ట్యాబ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రామ్ మేనేజర్ డి. సత్య కుమార్, సిబ్బంది అలీ, రామకృష్ణ, బి. మోహన్ ఏ. ఒ. ,డిప్యూటీ డెమో మొయినుద్దీన్ ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 13 అక్షరం న్యూస్:

మండలంలోని సెంటినరీకాలనీలో బుధవారం జాగృతి అధ్యక్షురాలు మైదం స్వప్న ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత 46వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆరెస్, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కవితక్క మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపారావేనా శ్రీదేవి - భాస్కర్, నాయకులు నాగేల్లి సాంబయ్య, దేవ శ్రీనివాస్, మేడగోని రాజన్న, పింగిలి సంపత్ రెడ్డి, దాసరి మల్లేష్, కేశవరావ్, శ్రీకాంత్ రావు, సైండ్ల సత్యనారాయణ, మైదం సతీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల పక్షపాతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం
- సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం
- కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ధారూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు

వికారాబాద్, మార్చి 13, అక్షరం న్యూస్ :

ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి,ధారూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ధారూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వికారాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్ప్,సీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ కులస్తులకు అన్యాయం చేశాయని బీసీలలో సగభాగమైన ముదిరాజులను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత శాసనసభ ఎన్నికల్లో కూడా ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండడం జరిగిందని రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కూడా ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్వం నాయకులు వెంకట్ ముదిరాజ్, సంగమేశ్వర్ ముదిరాజ్,మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్,శివ ముదిరాజ్, నారాయణ ముదిరాజ్, సుభాష్ ముదిరాజ్, శంతప్ప ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పురాతన బుర్జును పర్శిలించిన ఎమ్మెల్యే కాంత రావు





మద్నూర్ /మార్చ్ 13(అక్షరం న్యూస్ -కాంతారావు )

మద్నూర్ కేంద్రంలోని పురాతన బుర్జును జుక్కల్ ఎమ్మెల్యే కాంత రావు పర్శిలించడం జరిగింది. మద్నూర్ గ్రామ పంచాయతీ ప్రత్యక పాలన అధికారి డాక్టర్ విజయ్ బండివార్ మరియు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాంత రావు దృష్టికి పురాతన బుర్జు యొక్క పరిస్థితి దగ్గరగా ఉండి చూపించడం జరిగింది. గ్రామస్థుల యొక్క కోరిక మేరకు బుర్జును తీసివేసి ప్రమాదాలు సంబవించకుండా ముందు జాగ్రత్తలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు పురాతన బుర్జును తీసే విధంగా మండల అధికారుల యొక్క సహాకారం తో బుర్జును తొలగించాలని కోరారు. బుర్జు పక్క నుండి గ్రామ ప్రజల యొక్క నిత్యం రాకపోకలు ఉండటం తో బుర్జు మూలంగా ప్రమాదాలు జరగకుండా బుర్జును తొలగించి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ బుర్జు యొక్క స్థితిని గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ బండ్వార్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు చూపించి అయన దృష్టికి తీసుకోవెళ్లడం జరిగింది.

## రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీనీ ఆదరించాలి....!

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
- కాంగ్రెస్ పార్టీ లో చేరిన కొండాపూర్ వెంకట్రావుపేట ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి.
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చి - 13 (అక్షరం న్యూస్):

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించాలనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. బుదవారం వేములవాడ పట్టణంలో కోనరావుపేట మండలం కొండాపూర్ వెంకట్రావుపేట ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, వెంకట్రావుపేట బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి నరసింహారెడ్డి, మాజీ వార్డు సభ్యులు చెరుకుపల్లి సుజాత భీమ్ రెడ్డి లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లె మంజుల రవీందర్ రెడ్డి లను సాధారణంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు... నేటి నుంచి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సభ్యులుగా ఉంటారన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు..

ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల్లో ఉన్నటువంటి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుందన్నారు.. వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రివర్గ సభ్యులకు నిన్నటి రోజున స్వయాన కలిసి ఒక బలహీన వర్గాల బిడ్డగా ఒక బీసీ బిడ్డగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయాడం జరిగిందన్నారు..గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క కులాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. కేవలం కాలేశ్వరం ప్రాజెక్టును కామదేనువుగా మార్చుకొని దోచుకోవడానికి ప్రయత్నించారు అని అన్నారు.. కుంగిన

కాలేశ్వరం గురించి కెసిఆర్ ఒక్క మాట కూడ మాట్లాడకపోవడాన్ని ప్రజలు గమనిచాలని కోరారు..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలు,500 కే సిలిండర్, గృహా జ్యోతి కింద 200 వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలని చూసి ఓర్వలేకే, అధికారం కోల్పోయిన బాధలో బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్న తీరును ప్రజలు గమనించాలనీ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.. మతాన్ని, సిబిఐ, ఈడి నీ నమ్ముకొని వస్తున్న, బిజెపి పార్టీ ఒకవైపు ఉంటే, మరోవైపు టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చుకొని తెలంగాణ పదాన్ని పక్కన పెట్టి తెలంగాణ ప్రజల నుండి పేగుబంధాన్ని తెంపుకున్న బీఆర్ఎస్ ను పక్కన పెట్టాలన్నారు...రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతు వర్గాలకు మేలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీనీ ఆదరించాలని ప్రజలకు, యువకులకు, మేధావులకు పిలుపునిచ్చారు..

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జిల్లా కార్యదర్శి నాలుక సత్యం,యూత్ అధ్యక్షులు నాలుక వేణు ,శ్రీకాంత్ ,మల్లయ్య తదితరులు ఉన్నారు.

# షరతులు వర్తిస్తాయి..సెన్సార్ పూర్తి



మార్చి - 13 (అక్షరం న్యూస్):

చైతన్య రావ్, భూమి శెట్టి జంటగా నటించిన సినిమా 'షరతులు వర్తిస్తాయి' తాజాగా ఈ సినిమాకు సెన్సార్ ప్రశంసలు దక్కాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై శ్రీలత - నాగార్జున సామల, శారదా - శ్రీష్ కుమార్ గుండా, విజయ - డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈ నెల 15న గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ సభ్యులు క్లీన్ యు సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా మానవీయ విలువలు ఉన్న ఒక మంచి సినిమా రూపొందించారంటూ దర్శకుడు కుమారస్వామికి సెన్సార్ సభ్యులు ప్రశంసలు అందజేశారు. ఈ చిత్ర దర్శకుడు కుమారస్వామి కూడా సెన్సార్ బోర్డ్ సభ్యుడు అనే విషయం తెలియకుండానే బోర్డ్ మెంబర్స్ సినిమాను చూశారు. తర్వాత తమ సభ్యుడే ఇంత గొప్ప సినిమా తీయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమాపై సెన్సార్ బృందం స్పందిస్తూ.. తెలంగాణ సినిమా అనగానే కొన్నాళ్లుగా కనిపిస్తోన్న విపరీతమైన మద్యం సన్నివేశాలు, నిర్లక్ష్యపు ధోరణులకు భిన్నంగా 'షరతులు వర్తిస్తాయి'లో ఒక గొప్ప మానవీయ విలువలు చూపించారు. మానవ సంబంధాలతో నిండి ఉన్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని, తెలంగాణ నేపథ్యంలోనే కనిపించినా.. ఒక యూనిక్ కంటెంట్ ఈ చిత్రంలో ఉందని పేర్కొన్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'పన్నెండు గుంజలా పెళ్లి పందిరి' అనే పాట ప్రస్తుతం తెలంగాణలోని అన్ని పెళ్లి వేడుకల్లోనూ వినిపిస్తోంది. ఇప్పుడు సెన్సార్ బోర్డ్ నుంచి ప్రశంసలు దక్కడం సినిమా విజయం పట్ల మరింత నమ్మకాన్ని పెంచిందని ఈ సందర్భంగా నిర్మాత చెప్పుకొచ్చారు.

# ప్రేమలు సినిమా చూసి ఆనందించా: మహేశ్ బాబు



మార్చి - 13 (అక్షరం న్యూస్):

రీసెంట్‌గా విడుదలై.. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిన్న సినిమా 'ప్రేమలు' పై సోషల్ మీడియా వేదికగా సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమా చూస్తూ హాయిగా నవ్వుకున్నట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 9న విడుదలైన మలయాళ చిత్రం 'ప్రేమలు' అక్కడ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ఈ మూవీకి మంచి ప్రశంసలు దక్కాయి. మంచి కామెడీ, లవ్ అనే అంశాలతో 'ప్రేమలు' సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి తనయుడు ఎస్.ఎస్.కార్తికేయ అందించారు. మార్చి 8న విడుదలైన ఈ మూవీ తెలుగు వెర్షన్‌కు.. విడుదలైనప్పటి నుండి చాలా మంచి స్పందన వస్తోంది. సినిమా చూసిన ప్రముఖులెందరో ఈ సినిమాను కొనియాడుతున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు.. సోషల్ మీడియా వేదికగా సినిమాను, సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించిన కార్తికేయ ను అభినందించారు. తెలుగు ప్రేక్షకులకు 'ప్రేమలు' చిత్రాన్ని అందించిన కార్తికేయకు ధన్యవాదాలు. బాగా ఎంజాయ్ చేశాను. చివరిగా నేను ఏ సినిమా చూసి ఇలా ఎంజాయ్ చేశానో గుర్తు లేదు. ఫ్యామిలీ మొత్తానికి ఈ సినిమా బాగా నచ్చింది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ అద్భుతమైన నటనను కనబరిచారు. టీమ్ మొత్తానికి నా అభినందనలు అని సూపర్ స్టార్ మహేష్ బాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు లైక్స్, కామెంట్స్‌కి అయితే లెక్కే లేదు. ఒక మంచి సినిమాను ప్రమోట్ చేయడానికి, ఒక మంచి సినిమాను ప్రేక్షకులకు చేరవేయడానికి మహేష్ బాబు ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారంటూ.. అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# లాల్ సలాం ఫెయిల్యూర్‌కు అదే కారణమా

### 21 రోజుల షూట్ మిస్సయ్యిందన్న ఐశ్వర్య




మార్చి - 13 (అక్షరం న్యూస్):

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలాం' ఆయన కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ దీనికి దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో విజయాన్ని సాధించలేదు. తాజాగా దీనిపై ఐశ్వర్య ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయిందని దాని ప్రభావం సినిమా ఫలితంపై పడిందన్నారు. 'సినిమాలోని ప్రధాన భాగానికి సంబంధించిన షూటింగ్ ఫుటేజ్ మిస్సయింది. దాదాపు 21 రోజుల ఫుటేజ్ అది. పూర్తి బాధ్యతారాహిత్యం కారణంగానే ఇలా జరిగింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్ది పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికే విష్ణు, నాన్న(రజనీకాంత్)తో సహా అందరూ గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' అని చెప్పారు. ఇక ఈ 'లాల్ సలాం'పై వచ్చిన విమర్శల గురించి మాట్లాడుతూ.. 'వ్యక్తిగతంగా సినిమా విషయంలో సంతృప్తి చెందాను. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కించాం. అందుకే మలుపులు ఎక్కువ లేవు. కథంతా సూటిగా, సింపుల్‌గా ఉంటుంది. నేను విమర్శలను, ప్రశంసలను సమానంగా తీసుకుంటాను. నన్ను నేను మెరుగుపరుచుకోవడానికి ఈ చిత్రం సాయపడింది' అన్నారు. ఇటీవల కూడా ఐశ్వర్య ఈ సినిమా ఫెయిల్యూర్‌పై మాట్లాడుతూ.. రజనీకాంత్ పాత్ర కోసం మొదటరాసుకున్న స్క్రిప్ట్‌లో మార్పులు చేశామన్నారు. ఆయన కోసం సినిమాకు వచ్చేవారు నిరాశకు గురికాకూడదని ఆ పాత్రలో మార్పులు చేసి మొదటి నుంచి ఉండేలా స్క్రిప్ట్ ఎడిట్ చేసినట్లు తెలిపారు. దాని వల్ల ప్రేక్షకులు గందరగోళానికి గురైనట్లు చెప్పారు.

# పెళ్లి పీటలెక్కిన నటి మీరా చోప్రా



మార్చి - 13 (అక్షరం న్యూస్):

బాలీవుడ్ నటి మీరా చోప్రా వివాహబంధంలోకి అడుగుపెట్టింది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా మంగళవారం ఏడడుగులు వేసింది. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి పెళ్లి జరుగగా మీరా చోప్రా తన వివాహ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇక ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రియాంక చోప్రా, పరిణితి చోప్రా.. మీరాకు కజిన్లు. చోప్రా కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. అయితే ఈ పెళ్లికి ప్రియాంక చోప్రా రాలేదు. పవన్ కళ్యాణ్ 'బంగారం' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మీరా చోప్రా. ఆ తర్వాత 'వానస, మారో', 'గ్రీకు వీరుడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మీరా ప్రస్తుతం సఫేద్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం

**-హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి మండల అధ్యక్షులు మచ్చ రమేష్**
**-చొప్పదండి మండల పద్మశాలీ ల తరపున సీఎం కి కృతజ్ఞతలు**



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 13 (అక్షరం న్యూస్ ):** మొదటిసారిగా పద్మశాలిల అభివృద్ధికై పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. గత ప్రభుత్వం లో మా ఓట్లు దండుకున్నారు కానీ,మమ్ములను మా కులాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు, కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత 90 రోజుల్లోనే మా పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం. మా జీవితాల్లో మార్పు కోసం. మా పద్మశాలిలు ఎదుగుదల కోసం మాయొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, జీవితాంతం రుణపడి ఉంటామని చొప్పదండి మండలం పద్మశాలి కుటుంబ సభ్యులందరి తరపున మచ్చ రమేష్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్



**జ్యోతి నగర్ మార్చి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బిజెపి పార్లమెంట్ అభ్యర్థుల రెండవ జాబితాలో పెద్దపల్లి అభ్యర్థిగా గోమాస శ్రీనివాసుని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశించిన ఆయన ఇటీవలనే బిజెపిలో చేరారు. బిజెపిలో పెద్దపల్లి నుంచి సరైన అభ్యర్థి లేకపోవడంతో 2009లో పెద్దపల్లి నుంచి పోటీ చేసి 2 లక్షల 64 వేల ఓట్లు సాధించిన గోమాస శ్రీనివాసు వైపే అధిష్టానం మొగ్గు చూపింది. కాటారం చెందిన గోమాస శ్రీనివాస్ 2009లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి పోటీ చేశారు పెద్దపల్లి నియోజకవర్గం లో నేతకాని మహర్ కులస్తులు పెద్ద ఎత్తున ఉండడంతో కెసిఆర్ ఆయనకు టికెట్ కేటాయించారు. ఆనాటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి చేతిలో ఆయన ఓడిపోయారు ఆ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరఫున పోటీ చేసిన డేవిడ్ రాజు దాదాపు లక్ష 75 వేల ఓట్లు సాధించారు. ఆ తర్వాత 2019లో కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి గెలిచిన వెంకటేష్ నేతకాని కులస్తుడు కావడంతో ఆయన ఈసారి గెలుపు ధీమాతో ఉన్నారు అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంకా అభ్యర్థిని నిర్ణయించలేదు టిఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలో నిలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ ప్రధాన అభ్యర్థిగా కాంగ్రెస్ రేసులో ఉన్నారు కాగా గోమాస శ్రీనివాస్ కు ఎట్టకేలకు బిజెపి టికెట్ రావడంతో ఆయన అభిమానులు శ్రేయోభిలాషుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు మోదీని బలంగా నమ్ముతున్నారని గెలుపు బిజెపి దేనిని గోమాస శ్రీనివాస్ అన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రంథాలయాలు ఏర్పాటు

**- మంత్రి తుమ్మల**




**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 13/ అక్షరం న్యూస్ :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రంథాలయం విద్యార్థులు వినియోగించుకునే విధంగా తయారు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలో పాత మున్సిపాలిటీ ఆవరణలో రూ .2.80 కోట వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులకుబుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో నీటి ఎద్దడి నివారణకు ముఖ్యమంత్రి కర్ణాటక రాష్ట్రం నుంచి నీళ్ల తెప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ భూములను పరిరక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. వక్ఫ్ భూములు భూదాన భూములు కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి మేయర్ నీరజ కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి

## మాట నిలబెట్టుకున్న తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**- రాష్ట్ర ముదిరాజ్ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు**
**- ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై అభినందనీయం**



**పెద్దపల్లి టౌన్ మార్చి 13 అక్షరం న్యూస్:** ముదిరాజ్ ప్రజల సంతోషకరమైన రోజు ఈ రోజు అని అన్నారు ముదిరాజ్ ఐక్యత సంఘం పెద్దపెల్లి జిల్లా నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ్ అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి కోటి ఆశలతో ఎదురుచూస్తున్న ముదిరాజ్ ప్రజలకు గొప్పవరం నాయకులు మారుతున్నారు మరియు పార్టీలు మారుతున్నాయి కానీ ముదిరాజులను పట్టించుకున్న పాపన పోలేదని ముదిరాజులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకున్నారు బీసీ వర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గమే చాలా పెద్దది దాదాపు 75 లక్షల జనాభా ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి సహాయం అందలేదని స్వాతంత్రం వచ్చిన కానుంచి ఎలాంటి పథకాలకు మరియు రాజకీయ భవిష్యత్తు నోచుకోలేదని అన్నారు ఇప్పటివరకు ముదిరాజు వర్గాన్ని గుర్తించిన పాపన పోలేదని ముదిరాజ్ లకు ఇప్పటివరకు సరైన గుర్తింపు లేదు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు

## ముస్లింల పట్ల కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**- కేంద్ర ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని మైనారిటీ జిల్లా అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.13/ అక్షరం న్యూస్:** తెలంగాణలో ముస్లీం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించటం దురదృష్టకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎం.డీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముస్లీంలకు విద్యా, ఉపాది రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు సుప్రీం కోర్టు పరిధిలో వుండి అమలవుతున్న రిజర్వేషన్లు ఏ విధంగా రద్దు చేస్తారని ప్రశ్నించారు. దేశ అత్యన్నత్త న్యాయ స్థానంలో కేసు నడుస్తుండగా కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి చట్టాలను గౌరవించకుండా రద్దు చేస్తామనడం కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హిందూ-ముస్లీంల మధ్య వివాదాలు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతోందని హెచ్చరించారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో ముస్లీంలనే లక్ష్యంగా చేసుకుని త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, బాబ్రీ మసీదు కూల్చివేత, సీఏఏ వంటి చట్టాలు తీసుకురావటంతో పాటు, కేంద్ర మైనారిటీ ఉపకార వేతనాలు, మౌలానా అబుల్ కలాం నేషనల్ ఫెలో షిప్ లను రద్దు చేసి ముస్లీంలను విద్యాపరంగా అణగద్రొక్కాలని చూస్తున్న కేంద్ర వైఖరిని ముస్లిం సమాజంతో పాటు యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు ఎన్నికలలొ తగిన గుణపాఠం తప్పదని అన్నారు.

# సీతారాం ప్రాజెక్ట్ పూర్తి చేయడమే నా జీవిత ఆశయం..









**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి 100 కోట్లు మంజూరు చేయించా...**
**- మూడు నెలల్లోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం/ వైరా మార్చి 13 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వైరా రిజర్వాయర్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్ ను సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు అనుసంధానం సీతారామ ప్రాజెక్టు కాలువకు 100 కోట్లు నిధులు మంజూరు చేశారు. వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వైరా రిజర్వాయర్ను బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మార్చేందుకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ను అనుసంధానం చేస్తామనీ అన్నారు. అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు అనుసంధానంతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు త్రాగునీరు అందిస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 లోపే సీతారామ ప్రాజెక్టు నీళ్లను వైరా రిజర్వాయర్ లోకి అనుసంధానం చేస్తామని తెలిపారు.సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు నిరం అందించడం తన చిరకాల కోరిక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాట్లు పట్ల సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..





**- మున్నూరు కాపు సంఘం నాయకురాలు పగడాల మంజుల..**

**ఖమ్మం/తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల బుధవారం కారేపల్లి మండలంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుతో తమ సామాజిక వర్గంలో వెనుకబడిన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలతో పాటు ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పుల్లారావు, రమేష్, కృష్ణ, శ్రీనివాసరావు, వెంకన్న, సురేష్, అశోక్, శ్రీధర్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువకు శంకుస్థాపన

**-100 కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం...**



**ఖమ్మం/ వైరా మార్చి 13 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. వైరా రిజర్వాయర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఇందులో భాగంగా వారు హాజరై శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, శీలం వెంకట్ నర్సిరెడ్డి ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# మేరు కార్పొరేషన్‌తో సమగ్ర అభివృద్ధి

**- మండల అధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ,ప్రధాన కార్యదర్శి అడప రాజు...**



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 13/అక్షరం న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేరు కార్పొరేషన్ తో మేరు కులస్తుల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని మేరు సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ,ప్రధాన కార్యదర్శి అడప రాజు అన్నారు.మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రం జ్యోతిరావు పూలే సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు.అంతకుముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పూలే సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు ఏవీ మేరు కులస్తులను ఆర్థికంగా ఆదుకోలేదన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేర కులస్తుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కీర్తి సురేందర్,వెన్ను బిక్షపతి,రాయబారపు సురేందర్,కీర్తి కొమురయ్య,శీలం లింగమూర్తి,గట్ల బిక్షపతి,రామగిరి శ్రీనివాస్,కొత్తకొండ యాదగిరి,కీర్తి సమ్మయ్య,రామగిరి వెంకన్న,సంగ రమేష్,కీర్తి సుధాకర్,సంగ రవి,సోమ విజయ్,కీర్తి కుమారస్వామి,అడప సుధాకర్,కీర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవాలకి మాజీ ఎంపీ కి ఆహ్వానం

-మాజీ ఎంపీ వినోద్ కుమార్ కి ఆహ్వానం అందచేసిన
-చొప్పదండి గౌడ సంఘం నాయకులు



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 13 (అక్షరం న్యూస్ ):** మార్చి నెల 17 వ తేదీ నుండి 20 తేదీ వరకు చొప్పదండి పట్టణంలో నిర్వహించే రేణుకా ఎల్లమ్మ పట్నాల మహోత్సవానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కి ఆహ్వాన పత్రిక ను చొప్పదండి గౌడ సంఘం నాయకులు అందచేశారు. చొప్పదండి పట్టణం లో జరిగే రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవం కి నాయకులు,కుల బాందవులు హాజరు అయి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందగలరని తెలిపారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎసిపి



**ఓదెల/పెద్దపల్లి మార్చి 13(అక్షరం న్యూస్):** :పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం,పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాల వివరాలు,కేసుల వివరాలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా ఎప్పటికప్పుడు కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలి

- కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం కేవలం ఎడవల్లి కృష్ణ వల్లే సాధ్యం
పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు : గద్దల రమేష్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.13/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలని ,కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం కేవలం ఎడవల్లి కృష్ణ వల్లే సాధ్యం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. పాల్వంచ పట్టణ ప్రెస్ క్లబ్ లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్దల రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది, కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది, యాభై వేల సభ్యత్వాలు చేయించి, పదిలక్షల రూపాయలు కట్టింది, ఏఐసిసి, పిసిసి తెలిపిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసింది ,పార్టీ జెండాను పది సంవత్సరాలుగా మోసింది ఎడవల్లి కృష్ణ మాత్రమే నని, ఎడవల్లికి టికెట్ విషయాయంలో చిన్న మనస్థాపం చెంది వెళ్ళారే, కానీ తను ఇష్టపూర్వకంగా వెళ్ళలేదని, కాంగ్రెస్ అంటే అతనికి ప్రాణం, వరంగల్ డిక్లరేషన్ లో నియోజకవర్గం నుండి నాలుగు వేల మందిని తలించిన ఘనత ఎడవల్లి కే దక్కిందని, రాహుల్ గాంధీ జొడో యాత్రలో సుమరు రెండు వేల మందితో యాత్రలో పాల్గొన్నారని ,ఎడవల్లి ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలిచారని ,పార్టీ కోసం కొన్ని కోట్లు ఖర్చు పెట్టుకున్నాడే తప్ప ఒక్క పదవి కూడా అనుభవించలేదని,,ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితి తెగిపోయిన గాలి పటంలా అయ్యిందని, మళ్ళీ పూర్వ వైబవం రావాలి అంటే కేవలం ఎడవల్లి కృష్ణ వల్ల సాధ్యమని, ఎడవల్లి స్థానంలో ఎవరు ఉన్న అలాగే చేస్తారని, ప్రతి సారి మోసం జరుగుతూనే వస్తుందని, నియోజకవర్గంలో మరల ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అధిష్టానం పునారాలోచన చేసి ఎడవల్లి కృష్ణ నీ పార్టీలోకి ఆహ్వానించాలని, ఎడవల్లి కృష్ణ కొత్తగూడెం నియోజకవర్గంలో బలమైన నాయకుడని, అధిష్టానం సమయం వృదా చేయకుండా కృష్ణ నీ పార్టీలోకి తీసుకోవాలని నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న నాయకుడు, బి.సి సామాజికవర్గం నుంచి ఆదరణ కలిగిన వ్యక్తి ఏడవల్లి కృష్ణ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ కూడా చిన్న మనస్తాపంతో తప్ప ఉద్దేశపురుర్వకంగా కాదని, ఎవరు వచ్చిన సాధనంగా ఆహ్వానించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని, అదేవిధంగా ఎడవల్లి కృష్ణని కూడా తీసుకోవాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేసినారు . ఈ సమావేశంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, దస్తగిరి జిల్లా మైనార్టీ నాయకులు కట్ట సోమయ్య, ఓబిసి అధ్యక్షులు, చారి, ఓబిసి టౌన్ అధ్యక్షులు, గుండా శ్రీను, మండల కార్యదర్శి, సాంబయ్య, బీసీ సెల్ కార్యదర్శి రాము, నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు, పెంకి శ్రీను, టౌన్ ఎస్సీ సెల్, శ్రీను, రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడికొండ రోడ్డు బాగుచేయాలంటు ప్రజలు ధర్నా

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మర్చి13/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ నుంచి ఆరు గ్రామాలను కలుపుతూ మేడికొండ మీదుగా వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిని బాగుచేయాలని ప్రయాణికులు తుప్పత్రాళ్ల సమీపంలో ధర్నా నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం ఆయా గ్రామాలకు చెందిన రెండు వందల మంది ప్రజలు ఈ రోడ్డును బాగుచేయాలంటూ ధర్నాకు దిగారు. రోడ్డు బాగుచేయాలని ధర్నా చేశారు. 2018 నుంచి కంకర పరిచి వదిలిన ఈ రోడ్డును బాగు చేయక పోవటం వల్ల ఎంతో మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యారని ఆవేదన చెందారు. ప్రజల ప్రాణాలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉండి ప్రయోజనమేంటని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం చేయాలని ప్రయాణికులు చేసిన ధర్నా వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అటుగా వెళుతున్న వాహన దారులకు పూర్తి ఇబ్బంది కలగటంతో కొంతమంది కల్పించుకుని ధర్నాను విరమింపజేశారు.



# 120 సంవత్సరాల సింగరేణి బీసీ ఉద్యోగుల కళ నెరవేరిన వేళ..

- బీసీ లైసెన్ ఆఫీసర్‌ను నియమించుకోబోతున్న వేళ.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ మార్చి 13/ అక్షరం న్యూస్:** ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకై బీసీ లైసన్ ఆఫీసర్ నియమించుకొనుటకు అనుమతించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి బి శ్రీధర్ బాబు కి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ కి డైరెక్టర్ ఎన్ వి కే శ్రీనివాస్ కీ సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ కి చీఫ్ అడ్వైజర్ బెస్ట్ ఫైటర్ చిలుక శ్రీనివాస్ చిత్రపటాలకు ఓసి-5 సింగరేణి బీసీ ఉద్యోగులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో గని మేనేజర్ అనిల్ గబాలి సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్ పెరుమాళ్ళ శ్రీనివాస్ సింధ్ధం శ్రీనివాస్ మండ రమేష్ కే సమ్మయ్య పి సమ్మయ్య ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు కే శంకర్ లక్ష్మణ్ బాబు ఓసి 5 ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది అన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -13 అక్షరం న్యూస్:** రాబోయే వేసవి కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం (ట్రెస్సా) పెద్దపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు రాబోయే వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని, మహిళా ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని మహిళా ప్రయాణికులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ కాకుండా పర్మెనెంట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, ఈ సమాచారాన్ని ఆర్టీసి బస్సు సిబ్బందికి అందజేయాలని ప్రతి బస్సు కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఆగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ చరవాణి లో గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కార్యదర్శి ఎం.మహేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -13 అక్షరం న్యూస్:** జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం కొరకు సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిపిసిఎఫ్‌సిఐ క్రాస్‌రోడ్‌లో నోరూరిస్తున్న హాలీం సెంటర్లు...






**జ్యోతి నగర్ మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం:** ఎన్‌టిపిసిఎఫ్‌సిఐ క్రాస్ రోడ్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కొత్తగా వెలిసిన హలీం సెంటర్ లు పెద్ద ఎత్తున జనాన్ని ఆకర్షిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇక్కడ రెండు హలీం హరీష్ బిర్యాని సెంటర్లు ప్రారంభించారు. గత రెండు రోజులుగా ఈ సెంటర్ల ప్రారంభం నుంచే పెద్ద ఎత్తున హలీం హరిష్ ప్రియులు ఎగబడుతున్నారు. గోదావరిఖనిలో ఎక్కువగా ఉండే హలీం హరీష్ సెంటర్లకు ఎన్టిపిసి పరిసర ప్రాంతాల ముస్లింలు తరలి వెళ్లేవారు. ఈసారి అంబేద్కర్ విగ్రహం దగ్గర పక్కన ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలోని ముస్లింలే కాకుండా మామూలు జనం కూడా హలీం సెంటర్ల వద్ద గుమి గూ డు తున్నారు. హలీం హరీష్ లే కాకుండా చికెన్ బిర్యానీ తందూరి రోటి ప్రత్యేకంగా తయారు చేస్తున్న కద్దుకాకీర్ డబుల్ కా మీఠా పెద్ద ఎత్తున అమ్ముడు అవుతున్నాయి నవాబ్ హరీష్ సెంటర్లో ప్రత్యేకంగా ఖుబానికా మీఠా అందరినీ ఆకర్షిస్తోంది. జర్మనీ నుంచి తెప్పించే ప్రత్యేక ఫ్రూట్స్ తో ఈ బీటా తయారు చేస్తున్నామని నిర్వాహకుడు షేక్ సలీం అన్నారు. గుమగుమలాడే నెయ్యి సువాసనలతో దారిన పోయే వారిని సెంటర్లు ఆకర్షిస్తున్నాయి. రుమాలి రోటీకి ప్రత్యేక నిపుణులతో చేపిస్తున్నామని నాణ్యమైన మసాలా దినుసులు డ్రై ఫ్రూట్స్ వాడుతూ తయారు చేస్తున్న హలీం హరీష్ బిర్యానీ ఎన్టిపిసి వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. మటన్ హరీష్ బిర్యానీలు కూడా పెద్ద ఎత్తున అమలు అవుతున్నాయి. సాయంత్రం కాగానే స్థానికులు ఎన్టిపిసి తెలంగాణ ప్లాంట్లో పనిచేసే అనేక మంది కార్మికులు ఈ సెంటర్ల వద్ద రుచులను ఆస్వాదిస్తున్నారు .

## రామగుండంలో పర్యటించిన ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్



**జ్యోతి నగర్ మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎన్ సి పరిగెన్ బుధవారం రామగుండం అటవీ ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్ టి పి సి విఐపి గెస్ట్ హౌస్ లో అటవీశాఖ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బసచేసిన ఆయన ఉదయం ఐఓసీ సెంటర్ దగ్గర 2. 19 ఎకరాల పి సి ఏ ప్లాంటేషన్ను సందర్శించారు. అక్కడ మొక్కలు నాటారు. చెట్ల పెంపకం పై ఆరా తీశారు అనంతరం కెనాల్ వద్ద పెంచుతున్న చెట్లను పరిశీలించారు గత నాలుగేళ్లుగా ఈ చెట్ల పెంపకం గురించి నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుగ్గ వద్ద చెక్ డాం సందర్శించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మరిన్ని చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అటవీ వనాల పెంపకంపై సంరక్షణపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డి ఎఫ్ ఓ శివయ్య ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పెద్దపల్లి నాగయ్య సెక్షన్ ఆఫీసర్ రహమతుల్లా అటవీ శాఖ అధికారులు పి రమేష్ కుమార్ ఇన్సాన్ బేగ్ అసద్ ఖాన్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు .

# గడ్డం వంశీకే బీసీ పోరాట సమితి మద్దతు



- తెలంగాణ బిసి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

**పెద్దపల్లి టౌన్ మార్చి 13 అక్షరం న్యూస్:** యువనేత గడ్డం వంశీకే బీసీ పోరాట సమితి మద్దతిస్తుందని తెలంగాణ బిసి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వాలని అదిస్టానాన్ని కోరామన్నారు పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని గడ్డం వంశీకృష్ణకు ఇచ్చినట్లయితే పార్లమెంటు పరిధిలో పరిశ్రమలు నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు వంశీకృష్ణ తన తాత ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని పేర్కొన్నారు విశాఖ ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు గత 50 సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి అంతా కూడా కాకా వెంకటస్వామి వివేక్ వెంకటస్వామి హయాంలోనే జరిగిందన్నారు కాబట్టి వంశీకృష్ణకు టికెట్ ఇచ్చినట్లయితే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య నాయకులు భూషణవేని సురేష్ గౌడ్ దొడ్డుపల్లి జగదీష్ తూముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ క్రీడల్లో కేటిపిఎస్ క్రీడాకారుల సత్తా

- క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో రణించాలి చీఫ్ ఇంజనీర్ : పి.వెంకటేశ్వరరావు

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.13 / అక్షరం న్యూస్:** బీటీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఇంటర్ ప్రాజెక్టు క్రికెట్ ,బ్యాట్మింటన్ టోర్నమెంట్ ఈనెల 07 నుండి 11వ తేదీ వరకు భూపాలపల్లి కెటిపిపి లో జరిగాయి. ఈ ఇంటర్ ప్రాజెక్టు క్రికెట్ ,బ్యాట్మింటన్ టోర్నమెంట్లో కేటీపీఎస్ ఏడవ దశ క్రీడాకారులు మంచి నైపుణ్యతను ప్రదర్శించి టోర్నమెంట్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు తన ఛాంబర్ లో క్రీడా కారులను సన్మానించారు. ఈసందర్భంగా చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంటర్ ప్రాజెక్టు టోర్నమెంట్లో విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయితో పాటు జాతీయస్థాయిలో కూడా క్రీడాకారులు ట్రోఫీలను కైవసం చేసుకోవాలని కోరారు. క్రీడాకారులకు యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్. ఈ .సివిల్ ఎస్. యుగపతి ,డిఈ టెక్ ఎస్ఎన్ఎస్ శేఖర్, గేమ్ సెక్రటరీ వై. వెంకటేశ్వర్లు ,ఇరు జట్ల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం..





- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

**ఖమ్మం/ తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయటం పట్ల తల్లాడ ఆర్యవైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలు, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశు ్యలను గత ప్రభుత్వాలు చిన్న చూపు చూశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి గా ఉన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ సమస్య సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కార్పొరేషన్ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల తమ సామాజిక వర్గంలో వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రులతో పాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమ సహకారం ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నంబూరి మోహన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజకీయ విశ్లేషకులు కేతేపల్లి భాస్కరరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగేశ్వరరావు (నాగన్న) తల్లాడ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు కనకయ్య, జవ్వాజి పెద్ద నగేష్, జవ్వాది చిన్న నగేష్, వెమిశెట్టి వెంకటేశ్వరరావు(మెడికల్), మిట్టపల్లి కృష్ణ, జవ్వాజి నగేష్, ధారా విష్ణు మోహన్ రావు, నేరెళ్ల చిన్నస్వామి, పసుమర్తి భద్రయ్య, వెమిశెట్టి జగదీష్, సాయిరాం, రమేష్, పార్థసారథి, మహిళా సంఘం నాయకురాలు వేమిశెట్టి రమాదేవి, తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో బ్యాక్వర్డ్ క్లాసు లైజనింగ్ ఆఫీసర్ నియామకం

- సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పూలాభిషేకం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 13/అక్షరం న్యూస్:** సింగరేణి లో బ్యాక్ వర్డ్ క్లాస్ లైసనింగ్ అఫిసర్ నియామకానికి ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా ఎస్ బి సి ఈ ఏ నాయకులు దేవచారి అద్వర్యంలో బుధవారం జిఎం కార్యాలయంలో బీసీ ఉద్యోగులు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సి ఎం డి బలరాం ఐఆర్ఎస్ మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ల చిత్రపటాలకు పూలాభిషేకం చేశారు. సింగరేణి 134 సంవత్సరాల చరిత్ర లో సింగరేణి లో పని చేస్తున్న బి సి ఉద్యోగుల పోరాట ఫలితంగా పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం మూలాన ఈ రోజున సింగరేణి లో రాష్ట్ర ప్రభుత్వము లైసనింగ్ ఆఫీసర్ ను నియమించాలని ఆదేశాలు సింగరేణిలో జారీ చేశారు.ఇట్టి శుభ పరిణనమానికి స్థానిక జి యం ఆఫీసు అర్జీ1లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కి, పొన్నం ప్రభాకర్ కి, శ్రీదర్ బాబు కి, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కి అలాగే సింగరేణి సిఎండి బలరాం లకు ఎస్ బి సి ఈ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ కి, ముఖ్య సలహా దారులు చిలుక శ్రీనివాస్ కి జి.యం ఆఫీసు బి సి ఎంప్లాయీస్ తరుపున పూలభిషేకం చేయడం జరిగింది.ఆర్.జి 1 ఏరియా అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్ లలో ఇట్టి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా సాయిప్రసాద్ డీజీఎం క్యాఎం హాజరై మిగతా ఆఫీసర్లు, రాజన్న డి వై ఎస్ సి కట్ట శ్రీధర్ బంగారు సారంగ పాణి శ్రవణ్ కుమార్ గంట మధు బత్తుల పోషయ్యా , సదానందం,పద్మ జి.యం అఫిసు బి.సి ఉద్యోగులు పాల్గొన్నారు.



## పాలేరు ప్రజల రుణం తీర్చలేనిది.

- మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 13 అక్షరం న్యూస్ :** పాలేరు ప్రజల రుణం తీర్చలేనిద ని అఖండ మెజార్టీతో గెలిపించడం మూలంగానేఈరోజు మంత్రిగా కొనసాగుతున్నానని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు.బుధవారం రూ. 17 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఖమ్మం- పాపటపల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పటిష్టపరచు పనులకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామం వద్ద శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా తల్లి సోనియమ్మ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించటంతో రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం సాధించుకున్నామని తెలిపారు .ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. మొన్న భద్రాచలంలో రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టడం జరిగిందని. మొత్తం 100 రోజుల్లో అన్ని గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రంలో అర్హత ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేపడతామని నియోజకవర్గానికి 3500 మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణానికి ఎస్సీ ఎస్టీలకు 6 లక్షలు ఇతరులకు ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణ మంత్రిగా తాను కొనసాగుతున్నానని ఇంకా అవసరం అయితే మరిన్ని ఇల్లు మంజూరు చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో వచ్చే ఏడాది ఈ సమయం నాటికి సమస్యలు లేని పాలేరుగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి మద్ది మల్లారెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు ఏనుగు వెంకటరెడ్డి ప్రతాపనేని రఘు యాదాల లింగయ్య ప్రతాపనేని గాంధీ జంగాల రామారావు సిపిఐ నాయకులు వేములపల్లి రాధాకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరెంపుల ఉన్నత పాఠశాలలో ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు..

- రిటైర్డ్ ఉద్యోగి పప్పుల రమాదేవి చే 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్): ఖమ్మం రూరల్ :** ఆరేంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయని రమాదేవి అధ్యక్షతన ఘనంగా వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు నాగశర్మ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో మంచిగా చదివి వారి భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని కోరారు. నిరంతర అభ్యసన,పట్టుదల,సాధించాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్ని ఐనా సాధించ వచ్చునని తెలిపారు. అలాగే మంచి క్రమశిక్షణతో కూడిన విద్య నేటి యువతకు అవసరమని, విద్యతో పాటు తల్లి తండ్రుల పట్ల ప్రేమ అభిమానాలు పెద్దల యెడల గౌరవభావము పెంపొందించుకొని, సమాజాభివృద్ధికి,తద్వారా దేశ భవిష్యత్ ను నిర్దేశించే శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 10 వ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తురాలు పప్పుల.రమాదేవి పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బండి.జగదీష్, చింతమల్ల. రవి,చింతమల్ల. పద్మ, ప్రగతిశీల తల్లితండ్రుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ,మండల కో.ఆప్షన్ సభ్యులు దావూద్, రిటైర్డ్ ప్రదానోపాధ్యాయులు ప్రసాద్, మాజీ విద్యాకమిటీ చైర్మెన్ పుష్పలత, ఉపాధ్యాయులు ఎ. సత్యనారాయణ, కామల,సీత సతీష్,మల్లయ్య,గణేష్,లు పాల్గొని విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెంపులలో ఆరెంపుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల వార్షికోత్సవం ప్రదానోపాధ్యాయురాలు శ్రీమతి. పద్మ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, నాయకులు,పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయినిలు శ్రీలత, అంజలి,షాహిన్ లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలచే సభికులను ఆహ్లాదపరిచారు.

## హత్యాయత్నం కేసులో జైలు శిక్ష....జరిమానా

- అదనపు పీపీ : గడ్డం లక్ష్మణ్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 13 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర నాంపెల్లి (78) కి హత్యాయత్నం కేసులో జైలు శిక్ష,రూ.2000 జరిమానా విధిస్తూ వేములవాడ సబ్ జడ్జి సట్టు రవీందర్ బుధవారం తీర్పును ఇచ్చారని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్ తెలిపారు. అదనపు పీపీ తెలిపిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. తేదీ 23.08.2016 చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజారాం అనే అతనికి అతని అన్న అయిన బుర్ర నాంపల్లి అను అతను కమ్మ కత్తితో హత్యా యత్నం చేశాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఏ. కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగిందని,అప్పటి చందుర్తి ఎస్సై శివకేశవులు కేసు నిందితుల పైన చార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసు ను ఆదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్ బాధితుల పక్షాన కేసు వాదించడం జరిగిందని,సాక్షులను సకాలంలో కోర్టులో చందుర్తి కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి,సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ ప్రవేశ పెట్టగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం వేములవాడ సబ్ జడ్జి సట్టు రవీందర్ నిందితునికి 1 సంవత్సరం జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా భాదితులకు న్యాయం జరిగేలా కృషి చేసిన అదనపు పీపీ గడ్డం లక్ష్మణ్, పోలీసు అధికారులందరినీ సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

# బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి, బ్యాంక్ అభివృద్ధికి సహకరించండి..

- తల్లాడ డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీ, సూపర్వైజర్ ప్రభాకర్







**ఖమ్మం/తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్):** బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి, బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు సహకరించాలని తల్లాడ డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీ, సూపర్వైజర్ ప్రభాకర్ సూచించారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చిలో వార్షిక బడ్జెట్ రుణాలను వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ 80% ఒక పైగా రుణాలను వసూలు చేశామని, మిగతా వాటిని కూడా వసూలు చేస్తామన్నారు. ముద్ర లోన్లతో పాటు మిగతా లోన్లు తీసుకున్న లబ్ధిదారులు ఈ నెలాఖరుకల్లా చెల్లించాలని వారు సూచించారు. ముందంజలో డిసిసిబి నాబార్డు కౌన్సిలర్ మురళీమోహన్ రావు.. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తల్లాడ నుండి తీసుకున్న ఖాతాదారుల రుణాలను వసూళ్లు చేయడంలో డిసిసిబి నాబార్డ్ కౌన్సిలర్ మురళీమోహన్ రావు ముందంజలో ఉన్నారు. ఎటువంటి మొండి ఖాతాలను సైతం సకాలంలో చెల్లించే విధంగా పట్టుబట్టి వసూలు చేస్తూ బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తున్నారు. వాటితోపాటు ఆకౌంట్లు ఓపెన్, డిపాజిట్ తో పాటు ఎస్బి అకౌంట్స్ సకాలంలో చేస్తున్నారు. వీటితోపాటు నాలుగు మండలాల్లో ఆర్థిక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. తల్లాడ, వైరా, కొనిజర్ల, బోనకల్లు మండలాల్లో కళాకారుల ద్వారా రైతులకు, విద్యార్థులకు, మహిళలకు అర్థమయ్యే రీతీలో బ్యాంక్ అకౌంట్స్, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాల గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు లోన్లు వసూళ్లు చేస్తున్నామని, మిగతా వాటిని కూడా వసూల్లు చేసి టార్గెట్లు పూర్తి చేస్తామన్నారు. బ్యాంకు రుణాలు తీసుకున్న లబ్ధిదారులు కూడా సకాలంలో చెల్లించి, మరలా రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 13/అక్షరం న్యూస్:** వైశ్యుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్యులను గుర్తించినందుకు కేసముద్రం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నేతలు కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చారు.కార్పొరేషన్ ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తౌనుపునూరి (గిరి గిరి)వెంకన్న మాట్లాడుతూ..ఇప్పటివరకు అనేక ప్రభుత్వాలు తమను ఓటు బ్యాంకు గానే చూశారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల వైశ్యులకు ఆర్థికంగా సామాజికంగా అండగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కూరెల్లి సతీష్,చిదురాల వసంతరావు,బచ్చు పరమేశ్వర్,ఓలం రాజేశ్వరరావు,తేరాల శ్రీనివాస్,బిజ్జాల వెంకటేశ్వర్లు,లెంకలపల్లి నాగేశ్వరరావు,రాజ్ కుమార్,మదూరి రమేష్,దినేష్,తేరాల సమ్మయ్య,మంచన శంకర్రావు,సతీష్,ఓలం (రోహిణి) శీను,సతీష్,సందీప్,బోనగిరి శ్రీధర్,వెలిశాల కమల్,గిరిధర్,సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

## మేడిపల్లి సెంటర్లోని చిరు వ్యాపారుల ఆందోళన..

- ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని ధర్నా



**జ్యోతి నగర్ మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి మేడిపల్లి చౌరస్తాలో గ్రీన్ బెల్ట్ భూముల్లో నిర్మించుకున్న చిరు వ్యాపారుల తేలాలు కట్టడాలను రామగుండం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో తొలగించారు. మరికొందరికి సమయం ఇచ్చారు. రాజీవ్ రహదారికి అనుకుని ఉండడంతో ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కారణం వల్ల గత 20 సంవత్సరాలుగా ఉన్న తేలాలు పాన్ షాపులు పండ్ల దుకాణాలు కూరగాయల దుకాణాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మిర్చి బజ్జి దుకాణాలను తొలగించారు అయితే ఈ చిరు వ్యాపారులు బుధవారం సాయంత్రం మేడిపల్లి చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు కొద్దిసేపు ధర్నా చేశారు తమకు ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని తమ వ్యాపారాలను కాపాడాలని అన్నారు హఠాత్తుగా వ్యాపారాలు మూ సుకుంటే రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. కొంత సమయం ఇవ్వాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు తమ షాపులు వేసుకోవడానికి స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ ఆందోళనకారులకు నచ్చచెప్పి ధర్నా విరమింప చేశారు ఈ ధర్నాలో చిరు వ్యాపారుల నుంచి సురేష్ తూం పద్మ తిరుపతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు .

## తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు...



**ఖమ్మం/ తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్):** దేశం సుభిక్షంగా ఉండాలని,లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు..

కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని భగవంతున్ని వేడుకున్న ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు.. పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలను శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికిన వేద పండితులు.. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్టదైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.బుధవారం తెల్లవారుజామున వారు అలిపిరి నుంచి కాలినడకన ఏడుకొండలు ఎక్కి ఆలయానికి చేరుకున్నారు.ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారి శ్రీవారి సేవకు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలు భక్తిప్రపత్తులతో శ్రీవెంకటేశ్వరుడిని దర్శనం చేసుకుని తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారికి సాదర స్వాగతం చెప్పి శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేశం సుభిక్షంగా ఉండాలి,బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలి: ఎంపీ రవిచంద్ర తెలంగాణతో పాటు దేశం,యావత్ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.ఎంపీ రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి బుధవారం తెల్లవారుజామున కాలినడకన తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు దేశం సుభిక్షంగా ఉండాలని,త్వరలో రానున్న లోకసభ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ఘన విజయం సాధించాలని, పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ఈవీఎం వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.13/ అక్షరం న్యూస్:** ఈవీఎం మెషీన్ల రద్దు పై ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు. ఈవీఎం వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు అనే నినాదాన్ని గట్టిగా వినిపించాలని నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు. ఈ సారి కూడా ఎన్నికలు ఈవీఎం ద్వారానే జరిగితే మతోన్మాద పార్టీలే గెలుస్తాయని, ఇలా జరిగితే దేశం మరియు దేశ రాజ్యాంగం ఓడిపోతుందని, ఈవీఎం ను రద్దు చేయాలని ఉదద్యమం చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ ప్రజలందరూ మతోన్మాద పార్టీ కి సపోర్ట్ గా లేరని,అబ్ కి బార్ 400 పార్ అంటూ ఒక అబద్దపు ప్రచారం నడిపిస్తున్నారని, ఈ సారి మతోన్మాద పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కొన్ని మతోన్మాది పార్టీల ప్రాణం అంత ఈవీఎం లోనే ఉందన్నారు. కాబట్టి బ్యాలెట్ పేపర్ ద్వారానే వోటింగ్ జర్పించాలని, ప్రతి ఒక్కరు డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు .

# ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీపడుతున్నారు

- ప్రగతి గ్రామ సమాఖ్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళా మణులకు ,అతిథులకు కృతజ్ఞతలు తెలిపిన: వివోఏ పద్మ



**భద్రాద్రి జిల్లా /మంచుపల్లి/ మార్చి.13/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ కాలనీ ప్రగతి గ్రామ సమైక్య గ్రామదీపిక పద్మ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా పరిషత్ సీఈవో ప్రసుత రాణి, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ అధ్యక్షురాలు మధురవాణి శాలెం రాజు, భవాని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అమృత హాస్పిటల్ ఎండి డాక్టర్ బాబురావు, వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కంచర్ల మాట్లాడుతూ మహిళలు కుటుంభ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తారని, అంతటి గొప్ప మహిళల అందరికీ మనసారా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అమ్మంటే అంతులేని సొమ్మని అది ఏనాటికి తరగని భాగ్యమని, అమ్మ మనసును అమృతమే చూలాలని, అమ్మఒడిలో స్వర్గమే ఉంటుందని, కార్యేషు దాసి కరణేషు మంత్రి భోజేసు మాత అంటూ జడ్పీ చైర్మన్ కంచర్ల మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సీఈవో ప్రసుత రాణి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననమే లేదని, స్త్రీ లేకపోతే గమనమే లేదని స్త్రీ లేకపోతే సృష్టిలో జీవమే లేదని స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని, కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తులఅందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలని, ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన కార్యనిర్వాహకులు ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ కి అభినందించిన జడ్పీ సీఈవో . అనంతరం సింగరేణి సేవ అధ్యక్షురాలు మధురవాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీపడుతున్నారని ,ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని వారన్నారు .ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో, అక్కడ సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని వారు ఈ సందర్భంగా తెలియజేసినారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు వారి హక్కులు సాధించడంలో సఫలీకృతం అవుతున్నారని, మహిళలు కూతురుగా తల్లిగా చెల్లిగా భార్యగా రూపాంతరం చెందుతు పురుషులకు చేదోదువాదాడుగా ఉంటున్నారని ,మహిళలు ఇప్పటికే చైతన్యం వచ్చిందని ముందు కూడా అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని ఎక్కడైతే మహిళను గౌరవిస్తారు అక్కడ సుఖ సంతోషాలు వర్ధిల్లుతాయని వారన్నారు. అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొని విజయం సాధించిన వారికి బహుమతులను అమృత హాస్పటల్ డాక్టర్ బాబురావు అందించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించిన నిర్వాహకులు . ఈ సందర్భంగా ఏఎన్ఎం లను ఆశ వర్కర్లను వివిధ పంచాయతీల గ్రామ దీపికలను గౌతమ్ పూర్ సెక్రెటరీ జ్యోతి మాజీ ఉమ్మడి పంచాయతీ ఎంపిటిసి అక్కారపు సుందరబయమ్మను రుద్రంపూర్ ఉపసర్పంచ్ షాహిన్ ను తిలక్ నగర్ మాజీ వార్డు నెంబర్ అంతర్పుల శివకుమార్ ను రిపోర్టర్లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ దీపిక పద్మ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ,సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి వివో గ్రామ దీపిక పద్మ నిర్వాహకులు ఉమా, లావణ్య, సుమ, కాలం మరియారాణి ,లావణ్య, ప్రగతి గ్రామ సమాఖ్య మహిళలు పాల్గొని ఆటపాటలతో అందరూ కలిసి ఆనందంతో ఆత్మీయ భోజనం చేసి మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు, శానిటేషన్ కిట్లను అందచేసిన ఎమ్మెల్యే





**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ మార్చి 13 అక్షరం న్యూస్:**ఐసీడీస్ నిధుల నుండి వికలాంగులకు మూడు చక్రాల బండ్లను అందించిన ఎమ్మెల్యే నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రోజు వారి పనుల కోసమై ప్రభుత్వం తరపున అందిస్తున్న వారికి సంబంధించిన దుస్తులను మరియు శానిటేషన్ కి సంబంధించిన సామగ్రిని నేడు నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ వర్కర్స్ కి పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల పక్షపాతి ఈ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఎవైతే కార్మికులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారనికి కృషి చేస్తామని అన్నారు అదే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు మూడు చక్రాల బండ్లు రెండింటినీ అందించి వాటికి సంబంధించిన బ్యాటరీల కొరకై చెక్కులను అందించటం జరిగింది .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్స్ , అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లండి...





- ఆర్జేసీ కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన గులాబీ బాస్...
- కవితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ దంపతులు..

**ఖమ్మం/ తల్లాడ మార్చి 13 (అక్షరంన్యూస్):** కొత్తగా పెళ్ళైన నూతన దంపతులను గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసారా ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఆర్జేసీ కృష్ణ కుమార్తె ధాత్రి దంపతులకు కేసీఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు కృష్ణ దంపతులతో పాటు నూతన వధూవరులు సైతం బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసానికి వెళ్లారు.

ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన వధూవరులకు కేసీఆర్ తో పాటు కవిత కూడా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకంగా ఇంటికి వచ్చిన కృష్ణతో పాటు ఆయన కుమార్తె దంపతులకు కూడా కేసీఆర్ పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సత్కరించారు.

# రూ.4.95కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





- ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు, కొద్దీ రోజుల్లోనే పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తా కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.13/ అక్షరం న్యూస్ :** ప్రజల అవసరాలు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో 4.95కోట్ల డిఎంఎఫ్, 14వ ఆర్థికససంఘం, పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, బస్సు షెల్టర్,పార్కు, టెన్నిస్ కోర్ట్, కల్వర్టులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో దశలవారీగా నిధులు మంజూరి చేయించుకొని అభివృద్ధి చేపడుతున్నామన్నారు. త్వరలో మిగిలిపోయిన పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిష్కారమార్గాను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు పాత కొత్తగూడెంలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తానన్నారు. జిల్లా కేంద్రం ఆదర్శ%శీ%గా ఉండేలా ప్రత్యేక ద్రుష్టి సారించి అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు తమ ప్రాంత సమస్యలను తన దృష్టికి తీసుకొవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, అనిల్, స్థానిక నాయకులు సలిగంటి శ్రీనివాస్, ఫహీం, జహీర్, అజీజ్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609